సంపుటం 13 సంచిక 178 రిజిష్టరునెం. H 45 స్థాపితం 1925

గోలకొండపత్రిక

హైదరాబాదు 26—7—1961 మంగళవారము

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఎ.

4 పేజీలు 7 నయా పైసలు

101173

రష్యన్ భాషలో "విక్రమార్కుని కథలు"

మాస్కో, జులై 25: "విక్రమార్కుని కథలు రష్యన్ భాషలో ప్రప్రథమ పర్యాయముగా మాస్కోలోని ప్రాచ్య సాహిత్య ప్రచురణాలయముచేత ప్రకటింపబడ్డాయి.

ఇందులో విక్రమార్కుని సాహసచర్యలకు సంబంధించిన 32కథలు ఉన్నాయి. ఈ గ్రంథము సోవియటు దేశ పండితులనే గాక సాధారణ పాఠకులను కూడా ఆకర్షిస్తుందని భావింపబడు తున్నది. ఇది 50,000 ప్రతుల్లో అచ్చువేయబడింది.

స్పెషల్ గ్రేడ్ మునిసిపాలిటీలు

హైదరాబాదు, జులై 25; జనాభా హడిజ్యవ్యాపారాల ప్రాముఖ్యత దృష్ట్యా విజయవాడ, విశాఖపట్టణము, వరంగల్ మునిసిపాలిటీల ఈనెల 20 తేదీనుండి సెలక్షన్ గ్రేడ్ మునిసిపాలిటీలుగా రాష్ట్ర ప్రభుత్వము వర్గీకరించినది.

ఇప్పటివరకు ఈమూడు స్పెషల్ గ్రేడ్ మునిసిపాలిటీలుగా వ్యవహరింపబడేవి విశాఖపట్టణము మునిసిపల్ కమీషన్ వరంగల్ మునిసిపాలిటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వేతనపు స్కేలు రు. 850-75/2- 1000 ఉంటుంది.

ఆగస్టు 3 వ తేదీన జంట నగరాలకు ఏక కార్పొరేషన్

సద్గుణాలను అలవర్చుకొని నిజాయితీతో జీవించాలి

దేశప్రజలకు ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ ఉద్బోధ

హైదరాబాద్, జులై 25

ఉప రాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ నేడిక్కడ ఆల్ నెయింట్స్ హైస్కూలు కొత్తభవనాలకు ప్రారంభోత్సవము చేస్తూ దేశంలో ఎన్నోయిబ్బందుల్ని ఈ రోజున చూస్తున్నామని అన్నారు. అందులో రాష్ట్రీయతత్వం, సంకుచిత భావాల వలన కలిగిన యిబ్బందులే ఎక్కువగా ఉన్నవన్నారు. సత్యాన్ని వదించి మంచినే ఆచరించుడని ఆయనప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రపంచంలోని అన్నిమతాలబోధన సారాంశమే అదన్నారు.

దేశంలోని ప్రతి రాష్ట్రం స్వతంత్ర ప్రతిపత్తిని కలిగిఉన్నట్లు భావిస్తున్నది. ప్రపంచమంతా ఏక సమాజంగా కలిసిపోవాలనే సమయంలో ఈ విధంగా భావించడం అనుచితమన్నారు. మనం సాధించాలనుకొంటున్న లక్ష్యానికి విరుద్ధంగా ఉండే తత్వాల్ని అలవర్చుకోరాదన్నారు.

మన దేశంలో కొందరు ఈ దేశంలోనే శరణార్థులుగా తయారవడం అత్యంత విచారకరమన్నారు. నునుసిగ్గుతో తలవంచుకోవాలి. అందువలన మనమనస్సులు సంకుచితత్వాలనుండి దూరంకావాలి. మహాత్మాగాంధీబోధనల్ని జ్ఞాపకంచేసి మనం సన్నిహితమై సత్యాహింసల్ని ఆచరించాలన్నారు. దేశంలో నిజమయిన మానవత్వంకొరవడినట్లుకనిపిస్తుందన్నారు. ప్రతివ్యక్తీ నిజం మాట్లాడాలి. మంచిపనేచేయాలి ప్రతివ్యక్తీకలతలనువర్జించి తననుతాను సాగరికం చేసుకోవాలి మనసంకుచితత్వాల్ని వర్జించడమే మనిషి సాధించే గొప్ప విజయం.

అధమస్థితిలోఉన్న భారతదేశము తనకుగాని, ప్రపంచానికిగాని ఉపయోగపడదని గాంధీజి చెప్పారన్నారు.

మన మందరం దేవునిసేవకులమని భావించి నిజాయితీతోబ్రతకాలన్నారు చాతుర్యం, సౌభ్రాతృం కలిగి ఉండాలి. ప్రతివ్యక్తీ సద్గుణాల్ని అలవర్చుకోవాలని అన్నారు.

అంతకుముందు పాఠశాలడైరెక్టరు జాన్ 105 సంవత్సరాలక్రితం నెలకొల్పబడిన ఈపాఠశాల కార్యకలాపాల్ని వివరించారు. మౌంట్ ఫర్డ్ బ్లాక్ అని పిలవబడే ఈకొత్తభవనం 171000 రూపాయల ఖర్చుతో నిర్మించబడింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 75 శాతం ఖర్చును భరించినది. ఇందులో 2458 మంది విద్యార్థులున్నారు.

సుస్థిర ప్రభుత్వం నెలకొల్ప బడాలి

సమర్థమైన పరిపాలన అత్యవసరమని వివరణ

సేలం, జులై 25: ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ గతరాత్రి స్వర్గీయ డా॥ సి. విజయ రాఘవా చారియర్ 108 వ జన్మదినోత్సవాలకు అధ్యక్షతవహిస్తూ సమర్థమయిన పరిపాలన, సుస్థిర ప్రభుత్వస్థాపనకు దేశం సరియైన చర్యల్ని గైకొనాలన్నారు. మనశక్తి కొలదీఅలాచేయడానికి ప్రయత్నించినా జరిగిన దానికి సంతృప్తిపడగల మేమో చెప్పలేకున్నాము.

స్వాతంత్ర్యాన్ని సాధించిన తరువాత సక్రమంగా దేశాన్నిపరిపాలించే బాధ్యతను ఎదుర్కోవలసిఉంది. పరిపాలనను సక్రమంగా నిర్వహించడానికి స్వార్థరహితులైన నాయకులవసరం. నిజాయతీపరులు, సమర్థులు అయిన ప్రభుత్వోద్యోగులు, క్రమశిక్షణగల పోలీసులు, సైనికదళము, నిపుణులయిన పారిశ్రామికకార్మికులు మంచిరైతులు అవసరమన్నారు. వారి నందరినీ ఒక్కరోజులోసాధించలేము.

ప్రజలు జాతీయ ప్రయోజనాలనే కాంక్షించి యితర విషయాలకంటే దానికి ప్రాధాన్యంయిస్తే దేశ భవిష్యత్తు ఉజ్వలముగా ఉంటుందన్నారు.

మహానాయకుల ఆదర్శాల్ని అనుకరిస్తేతప్ప వారి జన్మదినోత్సవాల్ని జరిపి ప్రయోజనంలేదని ఆయన అన్నారు.

దేశంలోని వివిధ సంఘర్షణలపట్ల ఆయన విచారాన్ని వెలిబుచ్చారు.

రాష్ట్రపతిచే 10 గ్రంథాల ఆవిష్కరణ

ఆగస్టు 3 వ తేదీన

హైదరాబాద్, జులై 25

తెలుగు ఉర్దూ విజ్ఞానశాస్త్ర, చరిత్ర అకాడమీవారి 5 గ్రంథాలు గాంధీ సాహిత్య తెలుగు ప్రచురణల కమిటీవారివి 5 గ్రంథాలను ఆగస్టు 3 వ తేదీ పాయింత్రం 5 గంటలకు ఆవిష్కరించ డానికి రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ అంగీకరించారు. ఈ ఆవిష్కరణోత్సవం బొలారంలోని రాష్ట్రపతి నిలయంలో జరుగుతుంది.

ఈ రెండు కమిటీలకూ శాసనసభస్పీకర్ శ్రీ కాళేశ్వరరావు అధ్యక్షుడు.

తొలి సమావేశంలో మేయర్, డిప్యూటీ మేయర్ల ఎన్నిక

నాల్గు సంవత్సరాల వరకు సికింద్రాబాద్‌కు ప్రత్యేకతలు

హైద్రాబాద్, జులై 25

హైద్రాబాదు, సికింద్రాబాదు జంటనగరాలకు ఆగస్టు 8వ తేదీన ఒకే కార్పొరేషన్ ఏర్పడుతుంది. ఆనాడు సాయంత్రము 4—30 గంటలకు దారుషఫాలోని కార్పొరేషన్ హాలులో జరిగే ఈ సమావేశాన్ని రాష్ట్ర గవర్నరు సచార్ ప్రారంభిస్తారు.

మునిసిపల్ పరిపాలన పొదుపును సమర్థతను సాధించుటకై హైద్రాబాదుమున్సిపల్ కార్పొరేషన్‌ల చట్టాన్ని అనుసరించి జంటనగరాల కార్పొరేషన్‌లు సంలీనం చేయబడి దాని తొలి సమావేశము జరిగిననాటినుండి ఏక కార్పొరేషన్ అస్థిత్వములోకి రానున్నట్లు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ నేడొక ప్రకటన చేశాడు.

తొలి సమావేశములోనే గ్రేటర్ హైద్రాబాదు మేయర్ డిప్యూటీ మేయర్లు వివిధ స్థాయీ సంఘాల ఎన్నిక జరుగుతుంది. ఈ విస్తృత కార్పొరేషన్ సంఖ్యాబలం 94; అందులో హైద్రాబాదు కార్పొరేషన్లు 66 సికింద్రాబాదు ప్రాంతంవారు 28 గవర్నర్ విడుదల చేసిన ప్రకటనలో ఇలా ఉన్నది:-

ఈ దిగువ పద్ధతుల ననుసరించి జంట నగరాలకు ఒకే కార్పొరేషన్ ఏర్పరచ బడుతున్నది.

(1) మునిసిపల్ కార్పొరేషన్‌కు సికింద్రాబాదు నగరమునుండి వచ్చే ఆదాయము ఆ ప్రాంత అభివృద్ధికే నాలుగు సంవత్సరాల కాలమువరకు వ్యయపరచబడుతుంది. (2) సికింద్రాబాదు మునిసిపల్ కార్పొరేషన్‌కు చేస్తుండే అలాట్ మెంట్లు ఆ ప్రాంతానికే ఖర్చు చేయబడుతవి. (3) జంట మునిసిపాలిటీల అన్ని ఆస్తులు అప్పులు వీనిపేరు మీదగల కాంట్రాక్టులు వగైరా హైద్రాబాదు మునిసిపల్ కార్పొరేషన్‌కు బదలాయించబడినవి. (4) నాల్గు సంవత్సరాల కాలంవరకు సికింద్రాబాదు ఆదాయవ్యయాలు బడ్జెటులో రెండవ భాగంగా చూపబడుతవి (5) జంటనగరాల మునిసిపల్ కార్పొరేషన్‌ల ఉద్యోగుల హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ తీసుకుంటుంది. వారి ఉద్యోగపరిస్థితులు యథా విధముగా పరిపోషింపబడుతవి. (6) హైద్రాబాదు మునిసిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీలో 16గురు సభ్యులుంటారు. వీరిలో ఆరుగురు సికింద్రాబాదు ప్రాంతము వారై ఉంటారు తొలిచెరమ్‌లో. (7) రెండు నగరాల కలిపి ఒకే నిబంధనలు ఉపనిబంధనలు చేయబడేవరకు ప్రస్తుతము ఆయాప్రాంతాలలోగల మున్సిపల్ నిబంధనలే అమలులో ఉంటాయి.

యు. పి. ఉద్యోగులకు కరువుభత్యం హెచ్చింపు

రాష్ట్రగవర్నరు ప్రకటన

లక్నో, జులై 25

రు. 450 వరకు వెనరి వేతనాన్ని పొందే రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు కరువుభత్యాన్ని హెచ్చింపినట్టు యు. పి. గవర్నర్ డా॥ బి. రామకృష్ణారావుగారు ప్రకటించారు.

రాష్ట్ర శాసన సభల సంయుక్త సమావేశంలో వీరు ఈ విషయాన్ని వెల్లడిచేస్తూ రు. 50 వేతనం కలవారికి కరువు భత్యంలో రు. 5-50 న. పై, రు. 50 నుండి రు. 100 వేతనంపొందే వారికి మొత్తం కరువు భత్యం రు. 85 మరియు రు. 101 నుండి రు. 450 వరకు వేతనం పొందేవారికి రు. 5 వరకు కరువు భత్యంలో హెచ్చింపు చేయబడగలదన్నారు

పశ్చిమ పాకిస్తాన్‌లో వరదల వల్ల 20 మంది మృతి

రావల్పిండి, జులై 25

ఈసంవత్సరం వరదలవల్ల పశ్చిమ పాకిస్తాన్‌లో ఇప్పటివరకు 20 మంది అసువులబాశారు. ఈరాష్ట్రంలోజులై 11నుండి వరదలు వచ్చిన కారణంగా 800 గ్రామాలు జలమయమై పదిలక్షల ఎకరాలపంట భూమి దెబ్బతిన్నది. 800 ఇండ్లు కూలిపోయనవి. పత్తిపంటకు నష్టం కలుగకున్నా మొక్కజొన్న సజ్జ పంటలు పశుగ్రాసానికి నష్టం వాటిల్లినది.

ప్రదేశ్ ఎన్నికల కమిటీ రద్దు

కొత్తగా ఎన్నిక జరిపించవలసినదిగా కాంగ్రెస్ అధ్యక్షుని ఆదేశం

హైద్రాబాదు, జులై 25

గత మే 9వ తేదీన జరిగిన ప్రదేశ్ కాంగ్రెసుఎలక్షన్‌కమిటి ఎన్నిక రద్దుచేయబడినటుల కాంగ్రెస్ అధ్యక్షులు ఎ.పి,సి.సి. అధ్యక్షునికి తెలియజేశారు,

ఎ.పి.సిసి. అధ్యక్షునికి కాంగ్రెసు అధ్యక్షులు వ్రాసిన లేఖలో ఈ ఎలక్షన్ కమిటి ఎన్నికరహస్య పద్ధతిన జరుగలేదని దీని నిర్మాణానికిఅనుసరించిన నిధానం సరిగాలేదనితెలిపారట. కాంగ్రెసు అధ్యక్షులు తాముకూడా ఆంధ్రప్రదేశ్‌కు చెందివున్నవారవడం వల్ల ఈ వ్యవహారాన్ని కేంద్ర హోం మంత్రి పండిత్‌పంత్ పరిశీలనకుఉంచామని వారు దాని ఎన్నిక సక్రమంగా జరుగలేదుకావున క్రొత్తగా ఎన్నిక జరిపించవలసినదిగా తమ నిర్ణయాన్ని తెలిపారని. ఈ నిర్ణయంతో తాము ఏకీభవిస్తూ ఎలక్షన్ కమిటీకి లోగడ జరిగిన ఎన్నికను రద్దుచేస్తూ కొత్తగా ఎన్నిక జరిపించవలసినదిగా ఆదేశించారు.

ఈ వ్యవహారాన్ని కాంగ్రెసు కార్యవర్గ పరిశీలనకు ఉంచాలన్న కోర్కెను కాంగ్రెసు అధ్యక్షులు నిరాకరించారు. కాంగ్రెసు నియమావళిని అనుసరించి ఆవిధంగా చేయవలసిన అవసరంలేదని కాంగ్రెసుఅధ్యక్షునిగా తాము ఈవ్యవహారాన్ని తేల్చివేయవచ్చని స్పష్టం చేశారట.

ఎ.పి.సి.సి. వర్గాలలో దీనినిగూర్చి విచారించగా అధ్యక్షుని నిర్ణయంపై పి.సి.సి. కార్యవర్గానికి అపీల్ చేసుకోగలదని ఈ వివాదం జులై 28న ఢిల్లీలో జరిగే కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో చర్చకు రాగలదని తెలిపారు. తొమ్మండుగురు సభ్యులు గల ప్రదేశు ఎలక్షన్‌కమిటిలో అధికారవర్గంవారు అరుగురు, ముగ్గురు ప్రత్యర్థి వర్గంవారు ఉన్నారు. ఈకమిటికి తిరిగి ఎన్నికలు జరిగిన తమ బలాన్ని యథాతథంగా పరిపోషించుకోగలమన్న అధికార వర్గంవారికి ఉన్నది. రెండువర్గాలవారు క్రొత్త ఎన్నికకుసిద్ధమవుతున్నారుపబ్లిక్ వర్క్సు మంత్రి అల్లూరి సత్యనారాయణరాజు ఉప రాష్ట్రపతివెంట స్పెషల్ ప్లేన్‌లో నేడు ఢిల్లీ వెళ్ళాడు. 29న వారు తిరిగి రాగలరు. ఢిల్లీలో వీరు కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుల కలసి ఈ ఎన్నికల కమిటీ వివాదముపై వారికి పి. సి. సి. అభిప్రాయాన్ని తెలుపగలరని భావింపబడుచున్నది.

రైల్వేస్టేషన్ మాస్టర్‌పై దాడి: డబ్బు అపహరణ

సూరత్, జులై 25

ఇక్కడికి 18మైళ్ళ దూరంలో గల బాగుమర రైల్వేస్టేషన్‌పై నేటి ఉదయం వేకువజామున ఆరుగురు దాడి చేసి స్టేషన్‌మాస్టర్‌ను తీవ్రంగాగాయపరచి ఉన్న డబ్బును ఎత్తుకొనిపోయారు. లాఠీలతో స్టేషన్ మాస్టర్‌ను బాగాకొట్టి రైల్వేసేఫ్ తాళపుచెవిని అతనిమండి లాగుకొన్నారు. ఈతని కేకను వినివచ్చిన భార్యను కూతురును గూడా దుండగులు గాయపరచారు.

హామరుషెల్డు బ్రస్సెల్స్ ప్రయాణం

బ్రస్సెల్స్, జులై 25

సమితి ప్రధాన కార్యదర్శి డాగ్ హామర్ షెల్డు బుధవారం బ్రస్సెల్స్‌కు వెళ్లి బెల్జియం ప్రభుత్వంతో కాంగో పరిస్థితిపై సంప్రదిస్తారు.

గత ఆరు నెలల్లో ఖనిజాల దిగుమతి

కలకత్తా, జులై 25

ఈ సంవత్సరం తొలి అర్ధభాగంలో భారతదేశం 21510 టన్నుల రాగిని దిగుమతిచేసుకొన్నది. దీనివిలువ 7.46 కోట్లు. ఇదేకాలంలో 29283 టన్నుల జింక్ దిగుమతి చేసుకోబడినది. దీని విలువ రు. 3.75 కోట్లు. దిగుమతిచేసుకొనబడిన సీసము ఈకాలంలో 10427 టన్నులు దీనివిలువ రు. 1.09 కోట్లు. టిన్ను 1847 టన్నులు దిగుమతి చేసుకొనబడినది. దీని విలువ రు. 1.95 కోట్లు.

12 ప్రభుత్వ కార్యాలయాలుకల భవనం కూలుట

లక్నోలో ఒక సంఘటన

లక్నో, జులై 25

లక్నోలోని చారిత్రక స్థలాలలో ఒకటగు చోటా ఛత్తర్ మంజిల్ గత ఆదివారం కూలిపోయినది. దీనిలో యు.పి. ప్రభుత్వపు డజను ఆఫీసులు కలవు. ఈభవనం కూలిపోయే సమయంలో నల్గురు క్లర్కులు ఇద్దరు చౌకిదార్లు దానిలో ఉండిరి భవనం కూలేముందుకదలినట్లు చప్పుడుకాగా వీరు త్వరగా బయటికి వచ్చేశారు.

అకాలీ ఉద్యమం

అమృతసర్, జులై 25

పంజాబి సుబా ఉద్యమంలో ఇప్పటివరకు 17821 అకాలీలు ఆరెస్టు అయినారని శిరోమణి అకాలీదళ కార్యదర్శి హరిచరణ సింగ్ హుథైరా వెల్లడి చేశాడు.

అమెరికన్ పైలెట్ మృతదేహం అప్పగింత

మాస్కో, జులై 25

బారెంట్ సముద్రంలో ఈనెల మొదటి తేదీన రష్యనులచే కూలగొట్టబడిన అమెరికన్ ఆర్-47 విమాన పైలెట్ మృతదేహం అమెరికన్‌లకు నేడు అప్పగించబడినది.

అస్సాం ఆర్థిక మంత్రి ఫక్రుద్దీన్ అలి అహ్మద్ పాల్గొంటాడు అస్సాం ముఖ్యమంత్రిరాజీనామాఇవ్వనున్నాడన్నవార్తను కాంగ్రెస్ హైకమాండ్ వర్గాలేవీ ధ్రువీకరించలేదు.

జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ అఖండ విజయం

అత్యధికఓట్లతో శాసనసభకు శ్రీమతి రోడామిస్త్రి ఎన్నిక: ప్రత్యర్థులకు డిపాజిట్లు నష్టం

హైద్రాబాద్, జులై 25

శ్రీమతి రోడామిస్త్రి (కాంగ్రెసు) ముగ్గురు స్వతంత్రుల్ని ఓడించి జూబిలీ హిల్స్ నియోజకవర్గంనుండి రాష్ట్ర శాసన సభకు ఎన్నుకోబడింది. స్వతంత్రులు ముగ్గురూ డిపాజిట్లు కోల్పోయారు. శ్రీమతిరోడామిస్త్రి నగరంలోని ప్రముఖసంఘసేవకురాలు

గుజరాత్ గవర్నర్‌గా నియమించబడిన మాజీమంత్రి శ్రీమెహిదీనవాజ్ జంగు (కాం) శాసన సభ్యత్వానికి రాజీనామా యివ్వడం వలన యీ ఉపఎన్నిక అవసరమయినది,

ఓట్లవివరాలు: మొత్తం ఓటర్లు 91,179 పోలయిన ఓట్లు 27,611 శ్రీమతి రోడామిస్త్రి (కాం) 22,955 హాఫీజుద్దీన్ (స్వ) 1,448 జమీల్ అహమద్ బేగ్ (స్వ) 1,780 ఎ. ఆర్. గాంధీ (స్వ) 769 చెల్లనిఓట్లు 714. కాగా కాంగ్రెసు తన స్థానాన్ని నిలుపుకొన్నది.

ఇటీవల జరిగిన శృంగవరపుకోట, ఎర్రగొండిపాలెం, కావలి ఉపఎన్నికలలో కూడ కాంగ్రెసు అభ్యర్థులే అఖండ విజయాన్ని సాధించారు. ఒక పిఠాపురం ఉపఎన్నికలోనే కాంగ్రెస్‌కు పరాజయం కల్గింది.

.....

రాష్ట్రీయ, కుల, మత తత్వాలను వర్జించండి

శాసనసభ్యులకు గవర్నరు బూర్గుల ఉద్బోధ

లక్నో, జులై 25

ఉత్తరప్రదేశ్ గవర్నర్ శ్రీ బి, రామకృష్ణారావు నేడు శాసన సభ, శాసనమండలి సంయుక్తసమావేశంలో ప్రసంగిస్తూ కులతత్వం, రాష్ట్రీయ తత్వం, మతతత్వం, పార్టీకలతలనుండి దూరమై పనిచేయాలనీ, అవన్నీ జాతికి శత్రువులనీ అన్నారు.

దేశాన్ని మనం ఊహించనివిధంగా అభివృద్ధిచేయడానికి అంతాఐక్యతతో కృషిచేయాలని ఉద్బోధించారు.

కాంగోకి అవసరంగా 300 టన్నుల గోధుమపిండి

పంపటానికి ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ ఉత్తరువు

న్యూపోర్టు (రొడీషియాఐలండ్), జులై 25

ఐరోపాలోని అమెరికన్ పదార్థాల నిల్వలనుండి 300టన్నులగోధుమపిండి కాంగో రిపబ్లిక్‌కు రవాణా చేయించవలసిందిగా ప్రెసిడెంటు ఐసెన్‌హోవర్ తాకీదు జారీచేశారు.

వైట్‌హౌస్ సమాచారాధికారి జేమ్స్ సి. హాగర్టీ ఈ విషయం ప్రకటించారు. సమితి సెక్రటరీ జనరల్ డాగ్‌హామర్ షెల్డు ఒక అత్యవసర విజ్ఞాపన చేయగా గోధుమ పిండిని కాంగోకు పంపటం జరుగుతున్నదని ఆయన చెప్పారు.

కొత్తగా స్వాతంత్ర్యం పొందిన ఈ దేశంలో చెలరేగిన అలజడుల ఫలితంగా ఏర్పడిన ఆహార కొరతతీర్చటానికి ఈ సహాయం పంపుతున్నట్టు శ్రీ శ్రీ హాగర్టీ వెల్లడించారు. ఐరోపాలోని "అమెరికన్ ఆహార నిల్వల" నుంచి లియోపాల్డ్విల్‌కు ఈ పిండిని పంపుతున్నారని చెప్పారాయన.

లియోపాల్డ్విల్‌లో సమితి ప్రతినిధిగా ఉంటున్న రాల్ఫ్ జె. బంచ్ పేరిట ఈ సరఫరాలు పంపుతున్నారనీ, శ్రీ బంచ్ కాంగోలీస్ అధికారులతో సంప్రదించి పంపిణీకి ఏర్పాట్లుచేస్తారని శ్రీ హాగర్టీచెప్పారు.

ఇది తొలికిత్తా అనీ, తర్వాత మరికొన్ని షిప్‌మెంటులు పంపటం జరుగవచ్చునని కూడా ఆయన చెప్పారు.

సాలారుజంగ్ మ్యూజియం

హైద్రాబాదు, జులై 25

సాలార్ జంగ్ మ్యూజియంకై నిర్మింపబడు భవనానికి ప్రధాని నెహ్రూ శంకుస్థాపన చేయగలరు.

విశాఖ మునిసిపల్ చైర్మన్‌గా భానోజీ

విశాఖపట్నం, జులై 25

మొన్నటివరకూ చైర్మన్‌గా పనిచేసిన శ్రీ ఎ. వి. భానోజీరావు, (ఎం. ఎల్. ఏ.) విశాఖపట్నం మునిసిపలు కౌన్సిలు చైర్మన్‌గా నేడు తిరిగి ఎన్నుకోబడినారు.

ఆయనకు 18 ఓట్లు రాగా, ఆయనతో పోటీచేసిన శ్రీ పట్టాభి రామిరెడ్డికి 15 ఓట్లే వచ్చినవి.

కౌన్సిల్‌ను ప్రభుత్వము రద్దుచేసిన తరువాత మొన్ననే విశాఖపట్నంలో మునిసిపల్ ఎన్నికలు నిర్వహించబడినవి.

సోవియట్ "బేబీ"కారు

జెపారెజ్యీ జులై 25

ఈసంవత్సరాంతంలోగా జెపారెజ్యీ మోటారుకార్లఫ్యాక్టరీ మొట్టమొదటి 1,500 సోవియట్ "జెపారోజెట్స్" బేబీకార్ల ఉత్పత్తిని పూర్తిచేస్తుంది. దీనితో యీ కొత్తకార్లను పెద్దపెట్టున ఉత్పత్తి చేయటం ప్రారంభమౌతుంది.

"జెపారోజెట్స్" బేబీకారుగంటకు 80 కిలోమీటర్ల దూరం పోతుంది. వంద కిలోమీటర్లు ప్రయాణం చేయటానికి 5.5 లిటర్ల పెట్రోలు సరిపోతుంది. ఒక్కసారి పెట్రోలు పోస్తే 550 - 570 కిలోమీటర్ల దూరము వరకు యేకబిగిని ప్రయాణం చేయగలుగుతుంది.

బాగా మంచు పడుతున్న సమయములో కూడా సులభంగా స్టార్టుచేయటానికి ప్రత్యేకమయిన ఒక ఎలక్ట్రిక్ హీటర్ దీనిలో అమర్చబడింది.

దీనికి ట్యూబులు అవసరము లేని టైర్లు ఉంటాయి.

విజయకుమార్ బెనర్జి

కాంగ్రెస్‌నుండి బహిష్కరణ

కలకత్తా, జులై 25

కలకత్తా మాజీ మేయర్ విజయకుమార్ బెనర్జి కాంగ్రెస్‌నుండి ఆరు సంవత్సరాలపాటు తొలగింపబడినాడు. ఇతను క్రితం మేయర్ ఎన్నికలలో కాంగ్రెస్ అధికార అభ్యర్థికి వ్యతిరేకంగా పోటీ చేశాడు.

కేంద్రోద్యోగుల సమ్మె

అస్సాం అల్లరులు

కాంగ్రెస్ కార్యవర్గం 28న పరిశీలించే ప్రధానాంశాలు

న్యూఢిల్లీ, జులై 25

కాంగ్రెస్ కార్యవర్గం ఈనెల 28 న ఇక్కడ సమావేశమయినప్పుడు ఈ మధ్య జరిగిన కేంద్ర ప్రభుత్వోద్యోగులసమ్మె, అస్సాములో భాషావివాదంపై జరిగిన అల్లరులను ప్రధానంగా చర్చిస్తుంది.

ప్రభుత్వంమరియు దానిఉద్యోగుల భవిష్యత్ సంబంధాలు ముమ్ముందుఇట్టి సమ్మె జరుగకుండా ఉండుటకు తీసుకొనవలసిన చర్యలపై సాముదాయకంగా కొన్ని సూత్రాలను రూపొందించుకొని తగు నిర్ణయాలకు ఈసమావేశంలో రావడం జరుగుతుంది.

కేంద్ర ప్రభుత్వోద్యోగులు సమ్మె చేయడానికి వీలు లేదని శాశ్వతంగా నిషేధించాలా? ఆవిధంగా చేయదలచే పక్షంలో ఉద్యోగుల ఇబ్బందుల నివారణకు ఎట్టివ్యవస్థను ఏర్పరచాలి అన్న అంశం పరిశీలింప బడగలదు. సమ్మె నిషేధం అనేది అత్యవసర శాఖలకు సంబంధించినంతవరకే ఉండాలా పారిశ్రామిక, పారిశ్రామికేతర ఉద్యోగుల విషయమయి ఎట్టి విధానాన్ని అనుసరించాలి అనే అంశం కాంగ్రెస్ హైకమాండ్ పరిశీలనకు రాగలదు. ఈ సందర్భంగా బ్రిటన్ అమెరికాలలోని కార్మిక శాసనాలుపరిశీలింపబడగలవు ఈమధ్య సమ్మెలో పాల్గొన్న కేంద్ర ఉద్యోగుల విషయమయి ఎట్టి చర్యలు తీసుకొనవలసినది ప్రభుత్వానికి సంబంధించిన అంశం కాబట్టి దానిని కాంగ్రెస్ కార్యవర్గం పరిశీలింపబోదని తెలుస్తున్నది.

ఈ మధ్య అస్సాంలో జరిగిన అల్లరుల సందర్భంగా మైనారిటీవర్గాలలో విశ్వాసాన్ని నెలకొల్పేందుకు తక్షణంగా తీసుకొనేచర్యలు చర్చింపబడుతవి. అస్సాం వ్యవహారాన్ని కాంగ్రెస్ కార్యవర్గం పరిశీలించినప్పుడు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి డా॥ బి. సి. రాయ్ ప్రత్యేకాహ్వానితునిగా పాల్గొంటాడు. అస్సాం ముఖ్యమంత్రి అస్వస్థత కారణంగా ఈ సమావేశానికి హాజరవడం లేదు. ఆతని ప్రధాన

తక్కువ సబ్బుతో ఎక్కువ బట్టలను వుతకండి



ధంతక్స్ B. B. సబ్బు మీ బట్టలను వుతకడంలో ఎంతో మన్నిక వరుస్తుంది. దాన్ని వుపయోగించండి. ఫలితం దానంతటదే తెలుస్తుంది

ఈరోజే యీ మన్నికైన సబ్బును వుపయోగించండి.

మూడు సైజులలో దొరుకుతుంది.

పెద్దది—40 నయా పైసా
మధ్యరకం—20 నయా పైసా
చిన్నది—10 నయా పైసా

ధంతక్స్ B B సబ్బు

ధంతక్ అండ్ కంపెనీ, బొంబాయి 54.

DBC 303 Greams Advertising

మహారాష్ట్రి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షపదవి

ఏకగ్రీవంగా విదర్భ నాయకుని ఎన్నిక

బొంబాయి, జులై 25

కొత్తగా ఏర్పాటైన మహారాష్ట్రి ప్రదేశ్ కాంగ్రెసు కమిటీకి యీ వేళ విదర్భ కాంగ్రెసు నాయకుడు డా॥ గోపాలరావు ఖేర్కర్ అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

మహారాష్ట్రి. విదర్భ, మరాఠ్వాడా, నాగపూర్ ప్రాంతీయ కాంగ్రెసు కమిటీల్ని పునర్వ్యవస్థీకరించి యీ మహారాష్ట్రి ప్రదేశ్ కమిటీని ఏర్పాటుచేశారు. ఈ నాల్గుకమిటీలకు చెందిన మొత్తం 425 మంది సభ్యుల్లో నేటి ఎన్నికకు 406 మంది హాజరయ్యారు.

ఎన్నికైన ఇతర కార్యకర్తలు: బాబా సాహెబ్ సావనేకర్ (మరాఠ్వాడా-ఉపాధ్యక్షుడు). మనోహర్ భాయ్ పటేల్ (విదర్భ-కోశాధికారి), రాజారాంరావు పాటిల్ (మహారాష్ట్రి), మాధవరావు ఘాకే (విదర్భ), పాచ్. జి. వర్తక్ (గ్రేటర్ బాంబే), వినాయకరావు పాటిల్ (మరాఠ్వాడా-కార్యదర్శులు)

పంజాబ్ రాష్ట్రాన్ని ఇంకా విభజించడం తగదు

ముఖ్యమంత్రి ప్రతాప్ సింగ్ కైరాన్ ఉద్ఘాటన

ఖారార్, జులై 25

పంజాబ్ రాష్ట్రాన్ని ఇంకా విభజించడం ప్రజలకు ఆత్మహత్యా సదృశం కాగలదని పంజాబ్ ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్ సింగ్ కైరాన్ పేర్కొన్నారు. దేశ విభజనవల్ల పంజాబ్ ఈ వరకే దెబ్బతిన్నది. దీని సరిహద్దులను ఇంకా తగ్గించ ప్రయత్నించడం ఘోరంకాగలదు అని అన్నారు కైరాన్. తాము అధికారంలో ఉన్నంతవరకు దేశవిభజనకు అంగీకరింపబోమన్నారు. ఇవి సరిహద్దుల పెంచవలసిన రోజులు కాని ఇంకా సంకుచితం చేయవలసిన రోజులు కావని హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్, పంజాబ్‌లకలిపి ఒకే రాష్ట్రంగా చేయడాన్ని తాము వాంఛిస్తామని అన్నారు. పంజాబ్ రాష్ట్రం ఇప్పుడిపుడే వివిధ అభివృద్ధి స్కీములతాలా అనుభవించడం ప్రారంభించినది. ప్రభుత్వం ప్రతి గ్రామంలో ఒక పాఠశాలను స్థాపింపదలుస్తున్నది. మూడు మైళ్ళలోపున ఒకమాధ్యమిక పాఠశాలను ఐదు మైళ్ళలోపున ఒక ఉన్నత పాఠశాలను స్థాపింపదలుస్తున్నది అని కైరాన్ వివరించారు.

చైనాలో అల్జీరియా ప్రభుత్వ ప్రతినిధి

కైరో, జులై 25

చైనాలో అల్జీరియా స్వతంత్రి ప్రభుత్వ ప్రతినిధిగా ముస్తఫా ఫారూఖ నియమితుడైనట్టు ప్రకటింపబడినది. వీరు త్వరలో తమ నూతన బాధ్యతల స్వీకరిస్తారు.

అల్జీరియా తాత్కాలిక ప్రభుత్వాన్ని గుర్తించి దానితో దౌత్యసంబంధాల ఏర్పరచుకున్న తొలి దేశం చెకింగే.



శార్వరి సం॥ శ్రావణ శు॥ తదియ
పూర్తి మఘ రా 11-3
ఉ వ 9-53 మొ; 11-41వరకు
(శాలివాహన శకము: 4.5-1882)
1960 జూలై 26 మంగళవారము

"నృపతి పురోహితు గూడినన్ దపముల
మంత్రముల దేవతా పూజల వీర్యపటుత్వ మతని సేనకు నపరిమితము సేసె నమ్మహాత్ముం డధిపా."

-భారతము (శాంతి)

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1960 జూలై 23 మంగళవారము

పోచంపాడు ప్రాజక్టు

పోచంపాడు ప్రాజక్టు రెండవ పంచవర్ష ప్రణాళికలోనే ప్రారంభము కావలెనను గాఢమైన వాంఛ తెలంగాణా ప్రజలలో కలదు. ఈ విషయమై మేము బహుపర్యాయములు ఉద్ఘాటించియున్నాము. ప్రస్తుతము వచ్చుచున్న వార్తల ప్రకారము యీ ప్రాజక్టును రెండవ ప్రణాళికలో జేర్చుటకు ప్లానింగుకమిషన్ సుముఖముగా లేనట్లు తెలియుచున్నది. పిడుగువంటి యీ వార్తవలన తెలంగాణ ప్రజలలో తీవ్ర ఆందోళన వ్యాపించి యున్నది. తమకు ప్రాణాధారమని భావించుకొనుచున్న పోచంపాడు ప్రాజక్టు నిర్మాణములోజరుగు ఆలస్యము ప్రజలలో అలజడికి కారణభూతమగుచున్నది. ఈ సత్యమును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము గమనించి, తగు శ్రద్ధ వహించుచుండుట మిక్కిలి ముదావహము,

ఈ వారము క్రొత్త ఢిల్లీకి వెళ్ళివచ్చిన ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్యగారు పత్రికా విలేఖరులతో మాట్లాడుచు పోచంపాడు ప్రాజక్టునుగూర్చి తెలిపిన సంగతులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము యీ విషయమై కలిగియున్న శ్రద్ధాసక్తులకు నిదర్శనముగా నున్నవి. భారతరాజధానీ నగరములో ప్రధాన మంత్రినిసందర్శించి పోచంపాడు ప్రాజక్టును ద్వితీయ పంచవర్ష ప్రణాళికలోనే చేర్చవలసిన అవసరము కలదని తెలిపినట్లు శ్రీ సంజీవయ్యగారు వెల్లడిచేసియున్నారు. ఈ సందర్భమున వారు హోంమంత్రి శ్రీగోవింద వల్లభపంత్‌గారితోను, ప్లానింగ్ కమిషన్ సభ్యులు శ్రీ త్రివేది గారితోను సంప్రదింపులు జరిపినట్లు కూడ తెలిపియున్నారు. తెలంగాణ ప్రాంతీయ సంఘము సత్వరమే పోచంపాడు ప్రాజక్టు నిర్మాణము ప్రారంభము కావలెనని యేకగ్రీవముగా చేసిన తీర్మానమును గూడ ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య మంత్రిగారు కేంద్ర ప్రభుత్వ నాయకులకు అందజేసినట్లు తెలిపియున్నారు. ప్లానింగ్‌కమిషన్ సభ్యులు శ్రీ త్రివేదిగారికి ఆంధ్రదేశ పరిస్థితులు చక్కగా తెలిసియున్నవి. కృష్ణా, గోదావరీనదుల పూర్తి ఉపయోగము ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకు కలుగవలెనను దృఢమైన అభిప్రాయము శ్రీత్రివేదిగారికి కలదను సత్యము సుప్రసిద్ధమైనది. అందుచేత యీ అవసరాల దృష్ట్యా శ్రీ త్రివేదిగారు పోచంపాడు ప్రాజక్టును రెండవ ప్రణాళికలో చేర్చుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము గావించుచున్న కృషికి సంపూర్ణ సహకారము లభింపజేయగలరని తెలంగాణ ప్రజలు కొండంత ఆశతోనున్నారు. ఈ యాశలను ప్లానింగ్‌కమిషన్ అడియాసలుగా జేయదని దృఢముగా విశ్వసించుచున్నాము.

ఈ విషయములో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము తన కృషిని కొనసాగించి, యావచ్ఛక్తిని ఉపయోగించి ప్రయత్నించగలదని శ్రీ సంజీవయ్యగారు తెలిపియున్నారు ఇందుకొరకు ప్రత్యేకముగా శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు ఢిల్లీకి వెళ్ళుచున్నారు. మహారాష్ట్రి ప్రభుత్వము చేసిన ఆక్షేపణలను తొలగించుటలో శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు ప్రతిభావంతముగా కృషి చేసియున్నారు. ఇదే విధముగా ఢిల్లీలో ప్లానింగ్‌కమిషన్ చేత పోచంపాడు ప్రాజక్టును రెండవ ప్రణాళికలోనే చేర్పించుటకు గావించుచున్న కృషిలోగూడ తమశక్తిసామర్థ్యాలను ఉపయోగించి, శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు విజయము సాధించగలరని ఆశించుచున్నాము.

తెలంగాణ ప్రాంతము చాలవెనుకబడియున్న ప్రాంతము. రెండు నూర్ల సంవత్సరాలకు పైగా మధ్యకాలపు నిరంకుశ ప్రభుత్వము క్రింద యీ జిల్లాల ప్రజలు నలిగిపోయినారు. దారిద్ర్యముతాండవించుచున్న యీ జిల్లాలకు పోచంపాడు పెన్నిధి వంటిది. అందుచేత ఒక కోటి తెలంగాణ ప్రజలు యీప్రాజక్టు కొరకు వేయికండ్లతో యెదురు చూచుచున్నారు. ఈ ప్రాజక్టు నిర్మాణము రెండవ ప్రణాళికలోనే ప్రారంభము కాగలదనియు, అందువలన తమ ప్రాంతము సస్యశ్యామలమై సుభిక్షము కాగలదనియు యీ ప్రాంతప్రజలు యెన్నియో ఆశలు పెట్టుకొని యున్నారు. మహారాష్ట్రుల అభ్యంతరము తొలగిపోయిన తరువాత, యీ ప్రాజక్టు నిస్సందేహముగా అమలులోనికి రాగలదని యీ ప్రాంతపు రైతులు గట్టిగానమ్మియుండిరి. మహారాష్ట్రి ప్రభుత్వము యొక్క అభ్యంతరము తప్ప ప్లానింగ్‌కమిషన్‌కు యీ విషయమై యెటువంటి ఆక్షేపణ లేదని భావించబడుచుండెను. ఈ పరిస్థితులలో యీ ప్రాజక్టు నిర్మాణముపట్ల జరుగు ఆలస్యము యీప్రాంతము ప్రజలకు విద్యుదాఘాతము కాగలదని చెప్పవచ్చును. ఈ ప్రాంతములో ప్రజలకు ప్రధానమైన జీవనాధారము వ్యవసాయము. కాని సరియైన నీటివనరులేక, అతివృష్టి అనావృష్టివంటి యీతిబాధలతో యిక్కడి ప్రజలు వ్యవసాయమునుసరిగా జేసికొనలేక దారిద్ర్య కూపములో మునిగి తేలుచున్నారు. పది జిల్లాలలోని ఒక కోటి ప్రజలకు అన్న వస్త్రములను ప్రసాదించగల యీ ప్రాజక్టు ముఖ్యాతి ముఖ్యమే. ఆంధ్ర ప్రదేశ్ జీవనాడులలో ప్రధానమైనదని నిస్సందేహముగా చెప్పవచ్చును.

అందుచేత యీ సంగతులను గమనించి, కేంద్రప్రభుత్వము మరియు ప్లానింగ్ కమిషన్ యీసమస్యను అత్యంత సానుభూతితో పరిశీలించ గలవని ఆశించుచున్నాము. వ్యవసాయమే ప్రధానవృత్తియై దక్షిణాపథానికే గాదు, సమస్త భారతదేశానికి గూడ ధాన్యాగారముగా నున్న ఆంధ్ర ప్రదేశ్‌కు నీటి పారుదల ప్రాజక్టులలో కొంత యెక్కువ ప్రాధాన్యము యిచ్చుట యెంత మాత్రము అసమంజసము కాజాలదు. పారిశ్రామికముగా వెనుకబడి, తగిన న్యాయము పొందని ఆంధ్రప్రదేశ్‌కు నీటి పారుదల ప్రాజక్టులలో కొంత యెక్కువ లాభము కలిగినప్పటికిని యెంత మాత్రము అన్యాయము కాజాలదు. ఈప్రాజక్టు సత్వరమే రాకపోయినచో ఒక కోటి ప్రజల ఆశాభంగము వలన కలుగగల పరిణామాలను గూర్చి కూడ ఆలోచించ వలసియుండును. సాంకేతికముగా యీ ప్రాజక్టు మిక్కిలి పొదుపుగా నిర్వహించగల అవకాశాలు గలవని ప్రవీణులు నిర్ణయించినారు ప్రస్తుతము ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము దీనిని మధ్యతరగతి ప్రాజక్టుగా మాత్రమే ప్రతిపాదించి యున్నది. సర్వవిధాల యీ ప్రాజక్టు సత్వరమే కావలసియుండును. కేంద్ర ప్రభుత్వము మరియు ప్లానింగ్ కమిషన్ యీ విషయమై సకాలములో న్యాయము ప్రసాదించ గలవనియు, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ కృషి ఫలించి తెలంగాణ ప్రజలపాలిటి పెన్నిధి అవతరించ గలదనియు ఆశించుచున్నాము.

ప్రభుత్వ సహాయం లేకుండా ప్రణాళికల కొనసాగించాలి

గవర్నర్ శ్రీ భీంసేన్‌సచార్ ఉద్బోధ

(మ. ప్ర.)

కర్నూలు, జూలై 25

"ప్రజలు ప్రభుత్వ సహాయం లేకుండా ప్రణాళికలను కొనసాగించాలి" అని ఈమధ్య గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ గత 10న జిల్లాపరిషత్తు; పంచాయతి సమితిసభ్యుల సమావేశంలో అన్నారు.

ఈ సమావేశానికి ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య అధ్యక్షత వహించారు. దాదాపు 500 మంది హాజరయినారు.

గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ జిల్లాపరిషత్తు కార్యాలయానికి రాగానే జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ కె. విజయభాస్కర రెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి, జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీనివర్తి వెంకట సుబ్బయ్య; శ్రీ డి. పాండురంగారెడ్డి (ఎం. ఎల్. సి) ఎన్ ఎ. లింగం (ఎం. ఎల్. ఎ.) పి. వెంకటసుబ్బయ్య (యం. పి.) శ్రీయుతులు డాక్టర్ పి. పుల్లారెడ్డి, జి. తిమ్మారెడ్డి, భాస్కర రెడ్డి కార్యదర్శి, శ్రీ నరసింగరావు యింకా తదితరులను గవర్నరుగారికి పరిచయంచేయగా కరచాలనము చేశారు.

తర్వాత ఈ సందర్భంలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన నివేదికపై ఆశీసులయినారు.

సమావేశముప్రార్థనతో ప్రారంభమయినది. తర్వాత జిల్లాపరిషత్తుఅధ్యక్షులు శ్రీ కె. విజయ భాస్కరరెడ్డి స్వాగతపత్రము సమర్పించారు. అందులో యిలావున్నది

"మా జిల్లా పరిషత్తు 1- 12- 59న 53మంది సభ్యులతోను, 25 బ్లాకులుగాను, అందులో 6 నాన్ బ్లాకులుగాను ప్రారంభమైనది. మరియు మా పరిషత్తులో ముఖ్యమంత్రి, ప్రణాళిక మంత్రి సభ్యులుగా వుండడం మరింత గౌరవప్రదమైనది. గత 7 మాసాలలో జిల్లాపరిషత్తు విద్యారంగములో ముందంజ వేసిందనటంలో అతిశయోక్తి లేదు. అందులో 25 ఉన్నత పాఠశాలలు, అనగా మొత్తం 79 ఉన్నతపాఠశాలలున్నవి. అందులో 53 క్రొత్త భవనాలకు రు. 25 లక్షలను నిర్మించేందుకు కేటాయించాము. మరియు ప్రతి 200మంది జనాభాగల గ్రామానికి ప్రాథమిక పాఠశాలను ప్రారంభించేందుకు కృషిచేశాము. రు. 12లక్షలతో 140 ప్రాథమిక పాఠశాలలభవనాలను నిర్మించు తున్నాము.

తర్వాత అభివృద్ధి పథకాల కార్యక్రమాలలో ఆంధ్రప్రదేశ్‌లోమాజిల్లా అగ్రశ్రేణికి చెందినదనటంలో అతిశయోక్తి లేదు. మరియు మాధ్యమిక విద్యావిధానంకోసం ప్రభుత్వము 50 శాతము మాత్రమే ధనాన్ని కేటాయించారు. అలాంటప్పుడు జిల్లా పరిషత్తు 50 శాతము భరించలేదు. కాన తెలంగాణ ప్రాంతంలో కేటాయించిన మొత్తాన్ని యిక్కడకూడా కేటాయించాలి

మరియు మా జిల్లాలో మంచినీటి కొరత ఎక్కువగానున్నది. దానికోసం రు. 8 లక్షలు అంచనావేశాము. కాని ప్రభుత్వము రు. 3,46,000 కేటాయించినది. కాబట్టిప్రభుత్వముమిగతా ధనాన్నికూడా కేటాయించాలి. మరియు మా జిల్లాఆర్థికంగా వెనుకబడినది కాబట్టి ప్రభుత్వము సహకరించాలన్నారు.

తర్వాత స్వాగతపత్రానికి గవర్నరు సమాధానమిస్తూ యిలా అన్నారు.

"ఈ జిల్లాలో పంచాయతీ సమితులు, పరిషత్తు చాల ఉత్సాహంగా పనిచేస్తున్నందులకు చాల సంతోషము. నేను ఇతరజిల్లాలో పర్యటించేటప్పుడు ప్రభుత్వముండేదికాదు. కాని ఈనాడు మీ సమక్షంలోనే ముఖ్యమంత్రి హాజరుకావడం మీ అదృష్టము. కాబట్టి మీకోర్కెలను నేనుయిక్కడనే అందజేస్తున్నాను. మరియు మీ జిల్లానుండి ముఖ్యమంత్రి, ప్రణాళికమంత్రి ఉండడమేగాక, వారిద్దరు మీ పరిషత్తు సభ్యులుగా వుండడము యింకా అదృష్టము. మరి మీరు మీకోర్కెలను మీ మంత్రులకు చెప్పవచ్చును. లేదా వారిద్దరు మీ జిల్లాకు సక్రమంగా నిర్వహించని పరిస్థితుల్లో మీరు కోరాలి. అనగా వారు శ్రద్ధతీసుకోవడం లేదని ఋజువౌతుంది. మీ జిల్లా పరిషత్తు అభివృద్ధి కార్యక్రమాలు చూచి చాల సంతోషమయినది. శ్రీ కె. విజయ భాస్కరరెడ్డి విశదంగా, విపులముగా వివరించినందులకు చాల సంతోషము.

కాని ముఖ్యంగా సాంఘికముగా, సామాజికంగా అభివృద్ధి జరుగాలంటే ప్రభుత్వసహాయం లేకుండానే పొందవచ్చును. మరి గ్రామాలలో కలహాలకు, ఐకమత్యాలకు ధనం అవుసరంలేదా! ప్రతి గ్రామ ప్రజలు స్వయంకృషితో, పరస్పర సహకార సలహాలతో తమతమ గ్రామాలను అభివృద్ధి చేసుకోవడమేగాక. తమ ఆర్థికాభివృద్ధికూడా చేతి వృత్తుల ద్వారా, కుటీరపరిశ్రమలద్వారా పెంపొందించుకోవాలి. కాని ప్రతివారు అనగా హరిజనులు, సవర్ణులు కలసి, మెలసి మనరాష్ట్రి అభ్యున్నతికోసం కృషిచేయాలి. అయితే దేశాభిమానముతో చేయాలి.

మరియు పేదల సహాయార్థమై శ్రీ వినోబాజి చెప్పినప్రకారం సర్వోదయ పాత్రలను ప్రవేశపెట్టి దారిద్ర్యాన్ని నిర్మూలించాలి. కానిపదయినా ప్రణాళికపథకం ప్రవేశపెట్టాలంటే ప్రపంచమంగానే మనం నిర్ణయించుకోవాలి. ఒకసారి శాసనసభలో పథకాలను; ధనాన్ని కేటాయించిన తర్వాత, అదే శాసనసభ్యులు తిరిగి మంత్రుల దగ్గరికి వచ్చి వినతిపత్రాలను సమర్పించడము బాగుండదు. మీరే నిర్ణయించి, తిరిగి మీకోర్కెలను కోరడం సముచితం కాదు".

తదుపరి సభకు అధ్యక్షత వహించిన ముఖ్యమంత్రి శ్రీజి. సంజీవయ్య క్రింది విధంగా ప్రసంగించారు.

"గ్రామ. జిల్లా స్థాయిలో పరిపాలన జరుగాలనే ఉద్దేశ్యంతోనే మనము పరిపాలనను వికేంద్రీకరించాము. ముఖ్యంగా గ్రామ పంచాయతీ అధ్యక్షుడు ఎక్కువగా బాధ్యత వహించాలి. మన దేశంలో ఈ వికేంద్రీకరణను మన రాష్ట్రం ప్రప్రథముగా ప్రవేశపెట్టినది కొన్ని వెలలు ముందుగా రాజస్థాన్ ప్రవేశపెట్టినప్పటికి చట్టాలు మన రాష్ట్రం నుండి నేర్చుకొని' మనకంటే ముందు ప్రారంభించారు. ముఖ్యంగా పునాదివంటి గ్రామాలు బాగుపడితేనే దేశం బాగుపడుతుంది. శాంతిభద్రతలుతప్ప అన్ని విషయాలను అనగా సాంఘిక సంక్షేమము, హరిజనులకు గృహస్థలాలను కేటాయించడము మీకే ప్రభుత్వము అప్పజెప్పినది. మరియు ఆరు మాసాలలో మైనర్ ఇరిగేషన్ కూడ అప్పజెప్పుతున్నది. కాని ముఖ్యంగా ఒక ప్రణాళికైనా ఉద్యోగులు, ఉద్యోగేతరులు పరస్పర సహకారాలతో, సక్రమముగా పనిచేస్తేనే మన ఆశయాలు నెరవేరుతవి.

మన రాష్ట్రములో మన జిల్లా చాల పెద్ద వైశాల్యము కలది. మంచినీటి వసతులకోసం గ్రామీణ రహదారులకోసం అప్పుడే జిల్లాకలెక్టరుకు తెల్పాము. తృతీయ పంచవర్ష ప్రణాళికలో గ్రామీణ ప్రాంతాల పథకాల విషయమై ఎక్కువ ధనాన్ని కేటాయించాలనుకున్నాము" అని తెల్పారు. జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షులు శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి వందన సమర్పణము చేశారు.

ఆ రాత్రి అఖిల భారత ఉర్దూ కవితా గోష్ఠిగవర్నరు శ్రీ భీమసేన్ సచార్ ప్రారంభించారు. "ముషాయిర్" జరిగింది. భారతదేశ నలుమూల నుండి ప్రతినిధులు పాల్గొన్నారు. (స్వ. వి.)

బోదకాలు వ్యాధికి నూతన ఔషధం

వాషింగ్టన్, జులై 25

ఉష్ణ మండల ప్రాంతాల్లో 25 కోట్లకు పైగా ప్రజలను పీడిస్తున్న బోదకాలు (ఫైలేరియాసిస్ లేదా ఎలిఫెంటియాసిస్) వ్యాధి నిరాన చికిత్సలలో పనికివచ్చే నూతన ఔషధాన్ని శాస్త్రజ్ఞులు కనిపెట్టారు. చర్మం క్రింద జీవించే దారం పోగుల్లాంటి సూక్ష్మ జీవులను (ఫైలేరీ) అల్బ్రా వయొలెట్ కాంతిలో పసిమి బంగారు వన్నెగా మెరిసేటట్టు ఆ క్రిమిఘ్ని చేయగలదు. ఆ నూతన ఔషధం "టెట్రాసైక్లిన్"ను 15 ఏళ్ళ బాలికకు ఉపయోగించి చూచామని నేషనల్ హెల్త్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన డాక్టర్ జాన్ ఇ. టోబీ, డాక్టర్ వాసీ తె. లేయి తెలియజేశారు. చీకటి గదిలో అల్బ్రా వయొలెట్ కాంతిలో ఆ మేను పరిశీలించినప్పుడు, సాధారణంగా నీలవర్ణంలో మెరిసే ఆ మెళరీరం ఆ చిన్ని చిన్ని పురుగులగల చోట పసిమి బంగారంలా మెరిసింది ఆ మందు చుట్టు ప్రక్కల ధాతువులను వదిలివేసి ఆ పురుగులపైనే ఎక్కువగా పనిచేయ ప్రారంభించింది అందువల్ల, టెట్రా సైక్లిన్‌తో మరో ప్రబల ఔషధాన్ని సమ్మిళితంచేసి వాడినట్లయితే వారన్న ఖుక్కులైన ఆ క్రిములు నాశనమై పోగలవని ఆ పరిశోధకులు ఒక నిర్ణయానికి వచ్చారు.

బొంబాయిలో బేకరి పనివారల సమ్మె

బొంబాయి, జులై 25

బొంబాయిలో రెండువేల బేకరి పనివారల సమ్మె ప్రారంభమై నేటికి మూడవరోజు. యజమానులు రెండు వందల మంది పనివారల ఉద్యోగం నుండి తొలగించినందున వారిని ఉద్యోగంలోకి తీసుకోవాలని కోరుతూ వీరు సమ్మెను ప్రారంభించారు. ఈ సమ్మె వల్ల నగరంలో రొట్టెల సరఫరా దెబ్బతిన్నది.

యునైటెడ్ కింగ్డమ్‌లో యువకులకు ఉద్యోగావకాశాలు

న్యూఢిల్లీ, జులై 25

బ్రిటన్‌లో యువకుల ఉద్యోగ అవకాశాలను భారత ప్రభుత్వ కార్మిక శాఖలో ఉద్యోగ సాధకశాఖ డెప్యూటీ డైరెక్టరు శ్రీ నారాయణ నంబియార్ రెండు వేలు పరిశీలించారు. అంతర్జాతీయ కార్మిక సంస్థ ఆధ్వర్యాన యీ పర్యటన యేర్పాటైనది. శ్రీ నంబియార్ మే 17 వ తేదీన బ్రిటన్‌కు వెళ్ళారు. బ్రిటన్‌లో యువకుల విద్యా ప్రమాణాలనూ ఉద్యోగావకాశాలనూ ఆయన ప్రశంసించారు.

పంజాబ్ సమస్యా పరిష్కారానికై కైరాన్ ప్రతిపాదన

బలవంతాన అమలు జరుపుటను జనసంఘం వ్యతిరేకిస్తుందట

అమృత్‌సర్, జులై 25

పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీప్రతాప్ సింగ్ కైరాన్ సమర్పించిన భాషా సమస్య ఫార్ములాపట్ల పంజాబ్ హిందువుల అభిప్రాయాలను వ్యక్తపరచే ఒక మెమోరాండమును పంజాబ్ జనసంఘం అధ్యక్షుడు శ్రీ కేశవచంద్ర మొన్న శ్రీయుతులు నెహ్రూ, పంత్, మురార్జీ దేశాయి, సంజీవరెడ్డి ఇంకా తదితర కాంగ్రెస్ అధిష్ఠానవర్గ సభ్యులకు సమర్పించారు. పంజాబ్‌లోని ప్రతి పట్టణం, ప్రతి గ్రామం ద్విభాషా ప్రాంతం కాబట్టి ఒక స్థాయిలో అచటి వారందరికి గురుముఖ, పంజాబీ భాషలు నేర్చుట అవసరమని కాంగ్రెసు అధ్యక్షుడు లోగా తెలిపియుండిన అభిప్రాయాన్ని అందులో ప్రధానముగా పేర్కొన్నారు. పాఠశాలల్లో బోధనా భాషను ఎన్నుకొనే అధికారం తల్లిదండ్రులకే వుండాలనీ, పంజాబీ భాషను ఉభయ లిపులలో వ్రాసే స్వేచ్ఛ వుండాలని అందులో తెలుపబడినది. ఏ విధమైన ప్రోద్బలముగానీ, రాష్ట్రాన్ని విభజించే ప్రయత్నంగానీ జరిగిన యెడల అది అన్ని విధాలా ఎదుర్కొబడునని శ్రీ కేశవ చందర్ తెలిపారు. పంజాబ్ భాషా సమస్యపై 15 మంది సభ్యులతో కూడిన అఖిలపక్ష సంఘంలో వుండవలసినదిగా శ్రీ కేశవ చందర్ ఈ దిగువ వారిని ఆహ్వానించారు.

శ్రీ ప్రకాశ వీర్ శాస్త్రి (ఎం.పి), ఆర్యప్రతినిధి సభ అధ్యక్షుడు ఆచార్య రాందేవ్, పంజాబ్ సనాతన ధర్మసభ ఉపాధ్యక్షుడు శ్రీ భగీరథ్ లాల్ (ఎం.ఎల్.ఏ), పంజాబ్ హిందూమహాసభ అధ్యక్షుడు జ్ఞానీ చండీదాస్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్ జనసంఘం ఉపాధ్యక్షుడు కిషన్‌లాల్, శ్రీ జగన్నాథ్ మిశ్రా,

బొలారంలోని ఏర్ ఫోర్స్ అధికారి ఇంట 8 వేలు చోరీ

సికింద్రాబాద్, జులై 25

బొలారంలోని ఒక ఏర్‌ఫోర్స్ అధికారిఇంట దొంగలుపడి రు.8 వేల విలువగల బంగారు ఆభరణాల్ని ఎత్తుకుపోయారు.

మొన్నరాత్రి అందరూ గాఢ నిద్రలో ఉండగా దొంగలు ఇంటప్రవేశించి ఆభరణాలున్న సూట్ కేసును చేజిక్కించుకొని పరారయ్యారు నగర పోలీసులు దర్యాప్తుచేస్తున్నారు.

కర్నూలుకు ముఖ్యమంత్రి రాక

కర్నూలు, జులై 25

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య ఈమధ్య కర్నూలు పట్టణానికి రాగానే స్థానిక రైల్వే స్టేషనులో జిల్లా పరిషత్తుఅధ్యక్షులు శ్రీ కె. విజయభాస్కరరెడ్డి, జిల్లా కలెక్టరు శ్రీ జి. నారాయణశెట్టి జిల్లా కాంగ్రెసు అధ్యక్షులుశ్రీనివర్తి వెంకట సుబ్బయ్య, పట్టణకాంగ్రెసు అధ్యక్షులు శ్రీపాలాది రామయ్య, కార్యదర్శి శ్రీ ఎం. ఉశేనప్పయింకా తదితర అనధికారులు, అధికారులు స్వాగతమిచ్చారు. (స్వ.వి)

ఇందోర్‌లో వినోబాభావే ఐదువారాల మకాం

నగరాన్ని సర్వోదయం చేయ వినోబాభావే పూనిక

ఇందోర్, జులై 25

ఇక్కడ ఐదువారాలపాటు ఉండటానికివచ్చిన ఆచార్య వినోబాభావేకు ఘనస్వాగతం ఇవ్వబడినది. పట్టణ ప్రాంతాలలో సర్వోదయ కార్యక్రమాన్ని ప్రచారంచేసేనిమిత్తం వినోబాభావే తన పదయాత్రను కొంతకాలం మానుకొని పట్టణాలకు రావడం గత తొమ్మిది సంవత్సరాల్లో ఇదేమొదటి తడవ.

రాగానే నిన్న వీరు నగరంలో సర్వోదయ కార్యకర్తల సమావేశములోప్రసంగించారు. అప్పాసాహెబ్ పట్వర్ధన్ నాయకత్వంలో హరిజన సేవక సంఘం, సర్వోదయ మండలి గాంధి నిధి కార్యకర్తలు నగరాన్ని శుభ్రం చేయాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకొనబడినది.

ఆచార్య భావే రాష్ట్రి ముఖ్యమంత్రి డాక్టర్ కె.ఎన్. కట్జూ ఆర్థిక మంత్రి ఎమ్. ఎల్. గంగావాల్, కార్మిక మంత్రి వి.వి. ద్రావిడ్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు మూల్ చంద్ దేశ్‌లెహ్రా ఇతర కాంగ్రెస్ మరియు సర్వోదయ నాయకుల కలిశారు.

కమ్యూనిజం మరియు పెట్టుబడిదారీతత్వం మధ్య జరుగుతున్న ఘర్షణే నేటి ప్రపంచపు అన్ని మూలసమస్యలకు కారణమని నేటి కాలంలో ప్రతి సమస్య అంతర్జాతీయ సమస్య అయి కూర్చుంటున్నదని పాత సమస్యలు పరిష్కారం కాకముందే రోజురోజుకూ క్రొత్త సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని ఒకోసప్పుడు యుద్ధం ఈ సమస్యలకు పరిష్కార మార్గం కాగలదా అని అనిపించినా దానివల్ల పూర్తిమానవాళి తుడిచి పెట్టుకొని పోయే ప్రమాదం కలదని సమానత్వం పరస్పర సుహృద్భావం అవగాహన లేనిది ప్రస్తుత ప్రపంచ సమస్యలు పరిష్కృతంకాజాలవని అన్నారుఆచార్య వినోబాభావే.

తోళ్ళ పరిశ్రమాభివృద్ధికి జాతీయ సంఘం

ఏర్పాటు చేయాలని రాష్ట్రి ఉన్నతాధికార సంఘ సిఫార్సు

హైదరాబాదు, జులై 25

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన తోళ్ళ పరిశ్రమాభివృద్ధి ఉన్నతాధికార సంఘం సర్వాధికారాలతో జాతీయ తోళ్ళ పరిశ్రమ మండలిని ఏర్పాటు చేయాలని మొన్నమద్రాసులో సమావేశమై సిఫార్సుచేసింది.

ఆంధ్రప్రదేశ్ లఘుపరిశ్రమల మంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ కూడ పాల్గొన్నారు. ఉన్నతాధికార సంఘ సభ్యులైన శ్రీయుతులు కె.అంతయ్య, వి. రామారావు, ఎం. లక్ష్మయ్య (రాష్ట్రి శాసన సభ్యులు) సమావేశాల అనంతరం మద్రాసునుండి తిరిగి హైద్రాబాద్‌కు వచ్చారు.

మొత్తం 17821మంది అకాలీల అరెస్టు

అమృతసర్, జులై 25

అకాలీల పంజాబీసూబా ఆందోళన సందర్భంలో దేశమంతటా మొత్తం 17821 మంది అకాలీలు అరెస్టయినారని శిరోమణి అకాలీదళ కార్యదర్శి హరచరణసింగ్ నేడు విలేఖరులగోష్ఠిలో ప్రకటించారు

కాంగ్రెసు వాదులు సంకుచిత భావాన్ని విడనాడాలి

దేశ సంక్షేమానికి కృషి చేయాలని కాంగ్రెసు అధ్యక్షుని సలహా

బెంగ్లూర్, జులై 25

కాంగ్రెస్ వాదులు సంకుచిత తత్వాన్ని విడనాడి దేశాన్ని ఎదుర్కొనే పెద్ద సమస్యలవ

నవభారత నిర్మాతలు

ప్రణాళికకోసం పొదుపు



గుజరాతులోని రాజకోట వాస్తవ్యుడైన ఒక కళాశాల విద్యార్థి. ఢిఖాలాల్ బక్షి అనే అతడు విద్యార్జనలో బాటు ధనార్జనకూడా చేసేందుకు ఒక క్రొత్త ప్రయత్నం మొదలుపెట్టాడు. ధనార్జన అంటే తనకూ, తన దేశ భవిష్యత్తుకూ కూడా ప్రయోజనకరం కాగల పద్ధతి అతనిది.

చిన్న మొత్తాల పొదుపు పథకానికి ఏజెంటుగా చేరి, నిత్యమూ కొంత సేపున్నూ, వేసవి సెలవులలోనున్నూ పనిచేశాడు. అరు నెలల్లో అతనికి ఏజెంటు కమీషనుక్రింద రు. 1,800 లు లభించింది!

పొదుపు చేసే అలవాటును ప్రజలలో ప్రోత్సహించడంద్వారా ఇట్టి వంటి యువకులు నవభారత నిర్మాణానికి ఎంతో దోహదం చేస్తున్నారు.

ప్రణాళిక ద్వారానే
సంపద, శ్రేయస్సు

ప్రణాళిక కోసం కృషి చేయండి-
ప్రణాళిక కోసం పొదుపు చేయండి

DA/60/202

అమృతాంజనము

నొప్పులతో కూడిన వ్యాధులు ముదరకముందే కుదురుతాయి



అమృతాంజనము బాధను నివారింపడమే గాక బాధ కారణాన్ని కూడా నిర్మూలిస్తుంది. ఇది రక్త సంచయాన్ని శమింపజేసి రక్త ప్రవాహాన్ని క్రమపరచుటకు ఉపకరించును.
ప్రతిసారి దీనిని అతి కొంచెమే ఉపయోగించవలసి ఉండడంచేత ఒక బుడ్డి నెలలతరబడి వస్తుంది.

"బొంబాయి-1. కలకత్తా-1. న్యూఢిల్లీ"

నేటి రాత్రి నేటి రాత్రి

బొహర బ్రదర్స్:

డాక్టర్ సైతాన్

(వయోజనులకు మాత్రమే)

తా॥ షేక్‌ముక్తార్, షకీల్, ప్రేమ్‌నాథ్, సుందర్, షేక్ & తివారి.

అశోక్ హైదరాబాద్. మనోహర్ సికింద్రాబాద్.

ఆటలు: 6-30 మరియు 9-30 గం॥

ప్రకాష్ - గుల్బర్గా.

హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.

—ప్రకాశ్ పిక్చర్స్‌వారి విడుదల.

12 వ సంయుక్త వారము

జగపతి పిక్చర్స్ వారి

అన్నపూర్ణ

తా॥ జమున, జగ్గయ్య. రేలంగి, గిరిజ.

చిత్రా సికింద్రాబాద్. జి. ఆర్. టాకీస్ హన్మకొండ.

నేడు 2 ఆటలు: 6-00 మరియు 9-30 గం॥

(Nima) శ్రీనేషనల్ ఆర్టు పిక్చర్స్ విడుదల

రేపటి కార్యక్రమం

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

బుధవారం జులై 27

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-40 భక్తి రంజని 7-00 తె-వా, 7-15 పద్మా గోపాలకృష్ణన్, 7-45 సంగీత శిక్షణ 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ: రాగ్ భాగేశ్రీ, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడనుండి రిలే), 1-00 మహిళా సమాజం, 1-30 లయవిన్యాసం: నిలయ విద్వాంసులు, 1-50 తె-వా, 2-00 శాస్త్రీయ సంగీత్ 2-10 ఉ-వా, 2-20 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ) 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 ఉన్నత పాఠశాలలకు 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ఉర్దూలో కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 ఆదాన్ ప్రదాన్, 7-30 రేడియో వార్తావాహిని 7-40 విరామ సంగీతము 7-45 సుగమ్ సంగీత్ 8-00 గుడ్డిసంఘం నాటక రచన: త్రిపురనేని గోపీచంద్ 8-30 పద్మా గోపాలకృష్ణన్, 8-45 సంధ్యా ముఖర్జీ: సుగమ్ సంగీత్ 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 ఢిల్లీనుండి రిలే, 9-50 ఎల్. రాయన్న: క్లారినెట్ 10-00 ఎస్. డబ్ల్యు భాగే: ఖయాల్ మాల్కోస్ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎవలె, 8-45 ప్రసార సమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైద్రాబాద్ ఎ వలె, 2-10 నాదస్వరం, 2-20 పద్మా గోపాలకృష్ణన్, 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

3-45 హైదరాబాద్ ఎ వలె 4-15 ప్రసార సమాప్తి.

60.12మీ (4990 కిలోసై)

సా॥6-00 హైద్రాబాద్ ఎవలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 హైదరాబాద్ ఎ వలె 9-00 ఆం-వా, "వసంతోత్సవం" సంగీత నాటికాగీతాలు, 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-40 భక్తి రంజని (హైదరాబాద్ నుండి రిలే), 7-00 తె-వా, 7-15 హైద్రాబాద్ వలె 7-45 సంగీత శిక్షణ 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 మహిళా సమాజం (హైదరాబాద్ నుండి రిలే) 1-30 శిష్టు సర్వశాస్త్రి: వయొలిన్ 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-30 క్లారినెట్: నిలయ విద్వాంసుడు 3-45 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్ నుండి రిలే) 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయవార్తలు, 6-15గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 రేడియో వార్తావాహిని (హైదరాబాద్ నుండి రిలే) 7-40 లలిత సంగీతం 8-00 హైదరాబాద్ ఎ వలె 8-30 వాద్యబృందము 8-50 విరామ సంగీతం 9-00 ఆం-వా, 9-15 లలిత సంగీతం: పట్నాల అప్పారావు, 9-30 ఢిల్లీనుండి రిలే, 9-50 విరామ వాద్యసంగీతం, 10-00 శిష్టు సర్వశాస్త్రి: వయొలిన్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

కాన్పూరు విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కేంద్రం

అమెరికా డి.ఎల్.ఎఫ్ ఋణం

న్యూఢిల్లీ, జులై 25

ఇండియాకు ప్రకటించబడిన రెండు అమెరికన్ ఋణాల ఫలితంగా కాన్పూర్‌లో పరిశ్రమలకు అదనముగా విద్యుచ్ఛక్తి సరఫరాసౌకర్యాలులభించగలవు.

కాన్పూరు థర్మల్ విద్యుచ్ఛక్తి యంత్రాల విస్తరణ పరికరాల కొనుగోలుకు విదేశద్రవ్యం సమకూర్చుటానికి 16 లక్షలడాలర్లు (76 లక్షల రూపాయలు) ఋణం మంజూరు చేసినట్లు అమెరికా అభివృద్ధి పరపతినిధి (డి.ఎల్.ఎఫ్.) సంస్థ ప్రకటించింది. పబ్లిక్ లా-480 క్రింద భారతదేశానికి విక్రయించిన అమెరికన్ వ్యవసాయ సరుకుల ద్వారా లభించే సొమ్మునుంచి 95 లక్షలరూపాయలు (20 లక్షల డాలర్లు) మేరకు మరొకఋణం ప్రకటించింది. ఈసొమ్మును స్థానిక ఖర్చులకు వినియోగిస్తారు ఈ రెండుఋణాలను రూపాయలలోనే తీర్చవచ్చును

కాన్పూర్ ఎలక్ట్రిక్ సప్లయి అడ్మినిస్ట్రేషన్ (ఉత్తరప్రదేశ్) ఈ రెండు ఋణాలసొమ్ము తీసుకొంటుంది. ఈ డబ్బును ప్రస్తుతం అక్కడఉన్న విద్యుచ్ఛక్తి యంత్రాన్ని 15000 కిలోవాట్ల విద్యుత్తు ఉత్పత్తిచేసే విధంగా విస్తరణ చేయడానికీ, ఇంకా 15000 మందికి విద్యుచ్ఛక్తి సప్లయిచేయగలిగేవిధంగా ట్రాన్స్‌మిషన్, పంపిణీ సౌకర్యాలను విస్తృతపరచటానికీ వినియోగిస్తారు.

ఈ యంత్ర విస్తరణ పథకం క్రింద బాయిలర్, స్విచ్‌గేర్, ఎక్సైసరీలు గల 15 వేల కిలోవాట్ల టర్బో-ఆల్టర్‌నేటర్ అమర్చుతారు. ప్రజలకువిద్యుచ్ఛక్తి సరఫరా కనెక్షన్‌లు. 120 మైళ్ల పొడవున ఎల్ట్రిక్ లైను నిర్మాణము కూడా ఈపథకములో ఉన్నవి. యీ ప్రాజెక్టు డిజైనింగ్ పూర్తయింది. ముఖ్య పరికరాలకోసం ఐరోపా వ్యాపార సంస్థలకు ఆర్డర్‌లు పంపటము కూడా జరిగింది.

ఈ ప్రాంతంలోని వాణిజ్య, పారిశ్రామిక సంస్థల అవసరాలకు ఇలోధికంగా విద్యుచ్ఛక్తి సరఫరా చేయటం ఈపథకం లక్ష్యం. కాన్పూర్ నగరం మరి 11 బస్తీలతోసహా ఈప్రాంతానికి అంతకూ ఈయంత్రంనుంచేవిద్యుచ్ఛక్తి సరఫరా అవుతుంది.

ఈ ప్రాంతములో విధేయోగపడే విద్యుచ్ఛక్తిలో సుమారు 80 శాతం పరిశ్రమకు వాడుకొంటున్నవి. కాన్పూర్ ఉన్ని, వస్త్ర పరిశ్రమకుప్రసిద్ధి గాంచిన నగరం. ఇక్కడి ఉన్ని, తెరవు మిల్లులలో సుమారు 75000 మందిపని చేస్తున్నారు. చర్మపరిశ్రమకు కూడా కాన్పూరుప్రసిద్ధి. పాదరక్షలు, చర్మముతో తయారయ్యే ఇతర వస్తువుల ఫ్యాక్టరీలు ఇక్కడ ఎన్నోఉన్నాయి.

ఈ తాజా ఋణంతో డి.ఎల్.ఎఫ్. సంస్థనుంచి ఇండియాకు 17 ఋణాల ద్వారా సహాయం లభించినది. వీటి మొత్తం 29 కోట్ల 88 డాలర్లు (140.8 కోట్ల రూపాయలు).

అమెరికన్ నర్తకి "ఇంద్రాణి" ఇనెజ్ మిజల్

మద్రాసు, జులై 19

భరతనాట్యం అభ్యసిస్తున్న అమెరికన్ విద్యార్థిని "ఇంద్రాణి" ఇనెజ్ మిజల్ మ్యూజియం థియేటర్‌లో జులై 31 వ తేదీ ఆదివారం సాయంత్రము 6-30 గంటలకు తొలి నృత్య ప్రదర్శనం ఇస్తుంది

న్యూయార్క్‌నగర నివాసిని మిస్ మిజల్ 1957 ఆగస్టుమాసంలో మదరాసువచ్చి శ్రీమతి టి. బాలసరస్వతి వద్ద నృత్యం అభ్యసింప ప్రారంభించినది. ఒక సంవత్సరంనుంచి కంజీవరం ఎల్లప్పపిళ్ళవద్ద కూడా నాట్యంనేర్చుకున్నది,

కోటికిపైగా విలువగల ఖద్దరు కొనుబడి

కేంద్ర ప్రభుత్వ వివిధ శాఖలచే

బొంబాయి, జులై 25

కేంద్ర ప్రభుత్వం 1952-58 లో 27.37 లక్షల విలువగల ఖద్దరును కొనగా 1959-60లో 1.07 కోట్ల ఖరీదు ఖాదీని కొన్నది.

కేంద్ర ప్రభుత్వ వివిధ శాఖలవారు జులై 15 వరకు ఖాదీ సప్లయికై యిచ్చిన ఆర్డర్ల విలువ రు 839913 ఉంది.

ఈ విషయాన్ని సప్లయిస్-డిస్పోజల్స్‌శాఖ డైరెక్టర్ జనరల్ శ్రీ ఎస్. ఇ. ఎస్. రాఘవాచారి డైరెక్టరేట్ ఖాదీ ఉపసంఘ సమావేశంలో తెలియజరిచారు.

దక్షిణాఫ్రికా భారతీయ కాంగ్రెస్

సమితి ప్రధాన కార్యదర్శికి కేబుల్

డర్బన్, జులై 25

ఈ వారం దక్షిణాఫ్రికాకు సమితి ప్రధాన కార్యదర్శి దాగ్ హామర్ షెల్డు వచ్చినప్పుడు శ్వేతేతర నాయకులను కలువవలసినదిగా కోరుతూ దక్షిణాఫ్రికా భారతీయ కాంగ్రెస్ ఒక కేబుల్ పంపినది. దక్షిణాఫ్రికా కాంగ్రెస్ బ్రిటిష్, భారత, మలయన్, ఘనా ప్రధానులకుగూడా వర్తమానం పంపుతూ హామర్‌షోల్డు దక్షిణాఫ్రికాలో శ్వేతేతర ప్రతినిధుల కలిసేలా చేయవలసినదిగా కోరినది.

యువజన కాంగ్రెసు ఎన్నికల నిర్వహణ

శ్రీ మాధవరెడ్డి నియామకం

హైదరాబాద్, జులై 25

అఖిల భారత కాంగ్రెసు కమిటీ కాంగ్రెసు అధ్యక్షునితో సంప్రతించి ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెసు ఎన్నికల్ని నిర్వహించడానికి శ్రీ కె. మాధవరెడ్డిని నియమించినది ఈ సందర్భంలో 22 మంది జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్లు నియమించబడినారు. వారికి ఎన్నిక కార్యక్రమాన్ని వివరిస్తూ సర్క్యులర్‌లు పంపారు.

ఎన్నికలు 100 మందికిమించినసభ్యత్వముగల అన్ని తాలూకాలలో తాలూకా రిటర్నింగ్ ఆఫీసర్లచే నిర్వహించబడుతాయి. ఆగస్టు 15 లోగా నామినేషన్‌లను దాఖలుచేయాలి.

సమితి కార్యదర్శితో లుముంబా సమావేశం

కాంగో పరిస్థితి వివరణ

న్యూయార్క్, జులై 25

నిన్న ఇక్కడికివచ్చిన కాంగో ప్రధాని సమితి ప్రధాన కార్యదర్శి హామర్ షెల్డును కలసి కాంగో పరిస్థితిని వివరించారు. వీరి సమావేశము రెండుగంటలసేపు సాగింది.

సమితి కాంగో రిపబ్లిక్‌కు ఆర్థిక సాంకేతిక సహాయాన్ని పెద్దమొత్తములో ఇవ్వాలని కోరగల సూచనలు కానిస్తున్నాయి. కాంగో ప్రధాని లుముంబా ఆతనిపార్టీ రక్షణకై తగిన బందోబస్తు చేయబడినది లుముంబా పత్రికా సమావేశాన్ని జరుపగలడు.

సమితి సైనికులచే లులాబర్గు స్వాధీనం

లియోపాల్డివిల్లి, జులై 25

సమితి అత్యవసర దళానికి చెందిన 1100 ట్యూనిషియన్ సైనికులు లులాబర్గును ఆక్రమించుకొన్నారు.

అక్కడి కాంగో సైనికులనుండి ఆయుధాలను వశపరచుకున్నారు. లులాబర్గులోని 12 వందల ఐరోపియన్‌లు కాంగో సైనికుల బందీలో 24 గంటలు ఉన్నారు.

సింధునదీ జలాల సమస్య

ఉభయదేశాలమధ్య భేదాభిప్రాయాలు లేవని పాక్ ఆర్థిక మంత్రి వివరణ

ఢక్కా, జులై 25

సింధు నదీ జలాలగూర్చి ఒప్పందం చేసుకున్న తర్వాత పది సంవత్సరాల మేరకు తూర్పు నదులనుండి పాకిస్థానుకు నీరు సరఫరాచేసే విషయమై ఇండియా-పాకిస్తాన్‌లమధ్య ఎట్టిభేదాభిప్రాయాలు లేవని పాక్ ఆర్థిక మంత్రి షోయాబ్ అన్నారు.

ఈపది సంవత్సరాలమధ్య కాలానికై కొన్ని ఏర్పాట్లు చేయబడవలసి ఉన్నాయని ఈసందర్భంగాలండన్‌లో ప్రపంచ బ్యాంకు అధికారులుమరియు పాకిస్తాన్ ప్రతినిధివర్గ నాయకుడు మునీరుద్దీన్ మధ్యసంప్రదింపులుజరుగుతున్నాయని ఈతను తెలిపాడు. కొన్ని వారాలలో సింధు నదీజలాల పంపకం గూర్చిఒప్పందంపూర్తిఅగలదన్నారు.

భద్రతా సంఘంలో సోవియట్ ఆరోపణలకు అమెరికా జవాబు

లాడ్జి ప్రకటన పాఠం

ఐక్యరాజ్య సమితి, జూలై 25

సమితి భద్రతాసంఘంలో కాంగో రిపబ్లిక్ గురించి జరిగిన చర్చ సందర్భంలో సోవియట్ ప్రతినిధి చేసిన ప్రకటనకు జవాబుగా అమెరికా ప్రతినిధి చేసిన ప్రకటన పాఠం ఇది:-

అమెరికా ప్రభుత్వం "కాంగో రిపబ్లిక్ స్వాతంత్ర్యాన్ని హరించే" చర్యలు తీసుకొంటున్నదని రష్యాచే ఆరోపించబడింది. అయితే ఇంతకంటే సత్యదూరమైన ఆరోపణ మరొకటి ఉండదు.

కాంగో రిపబ్లిక్ మా సైన్యాలను పంపవలసిందిగా ఆహ్వానించారు. వెంటనే మేము అందుకు కాదన్నాము.

సోవియట్ ప్రకటనలో అమెరికన్ 15 వ 24 వ పదాతి దళాలను గురించి చెప్పబడింది. ఆ దళాలేవీ కాంగో వెళ్ళటం లేదు.

మేము లెబనాన్‌కి సేనలను పంపటాన్ని గురించి అందులో ప్రస్తావించబడింది, అవును. లెబనాన్‌కి మేము సేనలను పంపింది నిజమే. ఆ ప్రభుత్వం కోరినప్పుడు వాటిని ఉపసంహరించుకొన్నాము

సోవియట్ యూనియన్ హంగరీకి తన సేనలను పంపిన ఉదంతానికి దీన్ని పోల్చిచూస్తే- సోవియట్ సేనలు ఈ నాటికీ హంగరీలోనే ఉన్నవి. ఇష్టంలేని హంగరీ ప్రజల మెడమీద కత్తిపెట్టి ఆ సేనలు అక్కడ నిలిచి ఉన్నవి. ఆ ప్రభుత్వం కోరగానే ఉపసంహరించుకొన్న మేము సేనలను పంపటంగురించి, పంపిన సేనలను ఎన్నటికీ ఉపసంహరించుకోని సోవియట్ యూనియన్ ప్రతినిధి వంకబెట్టటం బాగాలేదు.

ఆ ప్రకటనలో సోబొలేవ్‌ను తాను వ్యక్తిగతంగా బాధ్యుడనటం లేదు గనుక తానొక సోవియట్ పత్రికా వార్తను చదువుతున్నానని అన్నారాయన.

లెబనాన్‌కి సేనలను పంపినందుకు అమెరికా ఖండించబడిందని సోవియట్ ప్రకటనలో ఉన్నది. అసలు యథార్థానికి ఇది తలక్రిందులుగా ఉన్నది. సోవియట్ యూనియన్ ఆనాడు జనరల్ అసెంబ్లీలో అమెరికాను ఖండించే తీర్మానం ఒకటి ప్రవేశపెట్టింది. అయితే తన తీర్మానానికి ఓట్లు రావని తెలుసుకొని చివరికి ఆ తీర్మానాన్ని ఉపసంహరించుకొన్నది. పర్యవసానముగా అమెరికా చేసిన పనిని ఆ మోదిస్తూ సమితి తీర్మానించింది.

ఇక అసలు విషయానికి వద్దాము. ఒక్కరికి మాత్రమే మాట్లాడే హక్కు ఉండే మాస్కో కాదిది. సత్యం బయటికి రాగల స్వేచ్ఛతో కూడిన బహిరంగ చర్చావేదిక ఇది.

లియొపాల్డ్విల్‌లోని అమెరికా రాయబారి "కాంగో రిపబ్లిక్ అంతరంగిక విషయాలలో కల్పించుకొంటున్నాడు" అని సోవియట్ ప్రకటనలో మరొక అబద్ధపు ఆరోపణ చేయబడింది

దీనికి అణుమాత్రమైనా ఆధారం లేదు. ఆయనచూపనూలేదు. కనుక దీనిని ఖండిస్తున్నాను.

కనుక మొత్తంమీద ఆ ప్రకటన అంతా అబద్ధాల పుట్ట. అపవాదుల మూట కమ్యూనిస్టులు బహుకాలం కష్టపడి కల్పన జేసిన అసంబద్ధ ప్రకటన.

సోవియట్ యూనియన్ చేసే ఇటువంటి నిందా పూర్వక ఆరోపణలకు అమెరికా అలవాటు పడింది. మాటల అసలు విలువనే మేము తీసుకోవచ్చు ననుకుంటాను. కాని శాంతి లక్ష్యాలు తదితర సదాశయాలు కలవారు సర్వమానవులను వారి జాతిమత వర్ణాలనుబట్టి కాక వారి గుణగణాలను బట్టి గుర్తించాలన్న గొప్ప ప్రతిపాదన చేసినవాడుగాను, ప్రపంచం అంతా గౌరవించే సమితి అండర్ సెక్రెటరీ రాల్ఫ్ బంచ్‌ని గురించి సోవియట్ ప్రభుత్వం దుష్ప్రచారం చేయబూనుకోవటం దుర్మార్గమే. అటువంటి వ్యక్తిపైనే అపవాదులు వేయబూనుకొన్నది సోవియట్ ప్రభుత్వం.

కర్నూలులో హరిజన యువజన కాంగ్రెస్

కర్నూలు, జులై 25

"ప్రజాసేవ; దేశసేవ దృష్టితోనే కాంగ్రెసు పార్టీలో చేరాలి" అని బుధవారపుపేటలో హరిజన యువజన కాంగ్రెసు కార్యాలయాన్ని ప్రారంభిస్తూ పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పాలాది రామయ్య పైవిధంగా తెల్పారు.

ఈ సందర్భంలో స్థానిక యువకులే స్వయంగా కార్యాలయాన్ని నిర్మించుకున్నారు. బహిరంగసభకు శ్రీ పాలాది రామయ్య అధ్యక్షత వహించారు. శ్రీ యుతులు యస్. రామలింగయ్య, కాసుల చిన్న తిమ్మయ్య, యం. ఉశేనప్ప; శ్రీ జి. యి. బహద్దూర్ కాంగ్రెసు ఆశయాలను గురించి వివరించారు, తర్వాత వారి గౌరవార్థమై అల్పాహార విందు ఏర్పాటు చేశారు.

మంచి అభిరుచి పరాకాష్ఠ

అతి హుందాతనం కలిగిన శక్తి మిల్స్‌వారి బుష్‌షర్ట్‌లు, సూటింగ్‌లు ధరించడం నిజంగా అత్యంత ముదావహం. కనులు చెదరగొట్టని మృదువైన రంగులలోను, ప్రింటెడ్‌వి, సాదావి అనేకరకాలు కలవు.

Shakti Silks శక్తి సిల్క్‌లు పోడార్ ప్రాడక్ట్స్

శ్రీ శక్తి మిల్స్ లిమిటెడ్, పోడార్ చేంబర్స్, పార్సీఅజార్ స్ట్రీట్, బొంబాయి-1.



(Shilpi)

అతిత్వరలో విడుదల.

భార్గవీ ఫిల్మ్స్

దేవాంతకుడు

తా॥ ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి, ఎస్. వి. రంగారావు, కె. వి. ఎస్. శర్మ, హేమలత, పి. వి. సుబ్బారావు.

దర్శకత్వం: సి. పుల్లయ్య. సంగీతం: అశ్వత్థామ.

ఒకేసారి దీపక్ హైద్రాబాద్ మినర్వా సికింద్రాబాద్

ప్రతిరోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30 గం॥

మార్కండేయ - పరంగల్.

తదుపరి మార్పు: అశోక్ - నిజామాబాద్.

(Trupix)

7 వ సంయుక్త వారము

తిరుమల పిక్చర్స్ వారి

సమాజం

(తెలుగు)

రాజసులోచన, గిరిజ, జగ్గయ్య.

సాగర్ హైద్రాబాద్.

నేడు 2 ఆటలు:
6-00 మరియు 9-45
మీ సీట్లను అడ్వాన్సుగా బుక్ చేసుకోండి!

—చక్రమియా విడుదల.

(Trupix)

నేడే చూడండి

కులదైవం

అంజలి, గుమ్మడి, రేలంగి, చలమ్, గిరిజ, జగ్గయ్య.

జగత్ టాకీస్ సైదాబాద్, హైద్రాబాదు.

ఆటలు: 6-15, 9-30

(Nima)



జంట బాల్ బేరింగులు

ఉషా పంకాల

జీవితమును ద్విగుణీకృతము చేయును.

నీలింగు వంకాను కొనినప్పుడు దానికి జంట బాల్ బేరింగులు ఉన్న పని దృశపర్చుకోండి.

- జంట బాల్ బేరింగులు నిశ్శబ్దముగా పని చేయుటలో సాయపడును.
- జంట బాల్ బేరింగులంటే దీర్ఘజీవితము.

ఉషా

నేడమ్మబడు అత్యంత జనాదరణీయమైన పంకా

జె. ఇంజనీరింగ్ వర్క్స్ లిమిటెడ్, కలకత్తా.

ఏజంట్సు:
(1) మెసర్స్ ఏజంట్స్ & డిస్ట్రిబ్యూటర్స్ (ప్రయివేట్) లిమిటెడ్, 106, సర్దార్ పటేల్ రోడ్, సికింద్రాబాద్.
(2) మెసర్స్ నథూలాల్ జి, 67 ఎ, శాస్త్రిపతిరోడ్, సికింద్రాబాద్.

13 వ సంయుక్త వారము

ఫిల్మాలియాస్ & ఎస్. ముఖర్జీవారి

లా ఇన్ సిమ్లా

తా: జాయ్‌ముఖర్జీ, సాధన, అజ్రా,

ప్యాలెస్-హైదరాబాదు.

నేడు 3ఆటలు: 3-30, 6-30, 9-30

అడ్వాన్సు బుకింగ్ గలదు.

చిత్ర కళా పిక్చర్స్ విడుదల.

స్వతంత్రపార్టీ సమావేశం

సికింద్రాబాద్, జులై 25

స్వతంత్రపార్టీ సభ్యులు, సానుభూతిపరుల సమావేశం గ్రేయిన్ వ్యాపారుల ధర్మశాల మోండాబజారులో జరిగినప్పుడు నియోజకవర్గ స్వతంత్ర పార్టీకమిటీకి శ్రీ దామోదరంగుప్త అధ్యక్షుడుగా, శ్రీ కటారి శంకరరావు, మోహనిన్ బైగ్ ఉపాధ్యక్షులుగా, శ్రీ డి పద్మారావు ప్రధాన కార్యదర్శిగా, శ్రీ కంచర్ల నారాయణస్వామి కార్యదర్శిగా, శ్రీ ఎర్రం లక్ష్మీనారాయణ కోశాధిపతిగా ఎన్నుకోబడినారు. 15 మందితో కార్యవర్గం కూడ ఎన్నుకోబడింది.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్క్, జులై 25

పారంభం	31.	11
ముగింపు	31.	11

10 వ సంయుక్త వారం

కమల్ అమ్రోహిన్

దిల్ అప్నా ఔర్ ప్రీత్ పరాయి

తా॥ మీనాకుమారి. రాజ్‌కుమార్,

రాయల్

హైదరాబాద్

నేడు 3 ఆటలు: 3-15, 6-15, 9-30.

హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.

—శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్.

(Trupix)

నేటిరాత్రి నేటిరాత్రి

ప్రేక్షకులచే అన్ని థియేటర్లు క్రిక్కిరిసి పోవుచున్నవి.

పద్మినీ పిక్చర్స్

పిల్లలు తెచ్చిన చల్లని రాజ్యం

(తెలుగు)

రాజేశ్వర్ రహత్

సికింద్రాబాద్. హైదరాబాద్.

ఆటలు: 6-15 మరియు 9-30 గం॥

హెచ్చుతరగతులకు అడ్వాన్సుబుకింగ్ మరియు లక్ష్మి-వరంగల్.

—కర్నాటక విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

నేరస్తుని పట్టించిన పెడ్రో (కోతి) యొక్క వింతచర్యల చూడండి!

నియోలైట్ ఫిల్మ్స్

పోలీస్ డిటెక్టివ్

తా: శ్యామ, సుదీప్, డేవిడ్, హెల్, భగ్‌వాన్, పెడ్రో (కోతి)

తదుపరి మార్పు:

లిబర్టీ, హైదరాబాద్. చిత్రా, సికింద్రాబాద్

ఆటలు: 6-30 మరియు 9-30 గం॥

హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.

(Trupix) శ్రీ సినీకార్పొరేషన్ విడుదల.

28-7-60 గురువారం సా॥ 6-00 గం॥ గొప్ప విడుదల.

మహత్తర సన్నివేశములు గల ప్రేమికుల వినోద గాథ.

ఆంధ్రా ఫిల్మ్స్:

మనసిచ్చిన మగువ

(తెలుగు)

తా: సావిత్రి, సూర్యకాంతం, ఎస్. వి. రంగారావు, జెమినీగణేశన్.

నృత్యములు: కమలాలక్ష్మణ్ అండ్ గోపికృష్ణ.

దర్శకత్వం: శ్రీ ఎ. భీమ్‌సింగ్. సంగీతం: సుబ్బయ్యనాయుడు.

సాగర్- హైదరాబాదు. చిత్రా - సికింద్రాబాదు.

(Trupix) —విజయ డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

కేంద్ర ఉద్యోగుల పట్ల ఉదారంగా వ్యవహరించాలి

ప్రభుత్వానికి రెవల్యూషనరీ సోషలిస్టుపార్టీ కార్యదర్శి విజ్ఞప్తి

కలకత్తా, జూలై 25

సమ్మెచేసిన కేంద్ర ప్రభుత్వోద్యోగులపై ప్రభుత్వం అన్నిరకాలచర్యలు తీసుకొనడాన్ని మానాలని వారిపై ఉన్న కేసుల కొట్టివేయాలని రెవల్యూషనరీ సోషలిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి త్రిదిబ్ చౌధరి కోరాడు.

కేంద్ర ఉద్యోగులు చేసిన తుగా సమ్మెను విరమించి నప్పుడు ప్రభుత్వం వారిపట్ల ప్రతీకార భావంతో వ్యవహరించడం సరికాదని ప్రభుత్వము గూడా ఆతీరుగానే ఉదారంగా వ్యవహరించాలని కోరారుపీరు.

ప్రణాళికా వారోత్సవాలు

కడప, జులై 25

ప్రణాళికా పబ్లిసిటీవారోత్సవాలు జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ పి. బసిరెడ్డి అధ్యక్షతలో యిటీవల జరిగినవి, ప్రణాళికా పబ్లిసిటీ ఉద్యోగి శ్రీ రంగనాథం కేంద్ర ఫీల్డు పబ్లిసిటీ యూనిట్ల సహాయంతో సమీకృత ప్రచారకార్యక్రమం ప్రారంభించబడిందన్నారు.

వాణిజ్యప్రకటనలు

మెసర్స్ కల్వసూర్యనారాయణ మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్

ఉస్మాన్‌గంజ్-హైదరాబాదు

ఫోన్ నెం. 4412

హైదరాబాద్, జులై 25

(పల్లా ఒక్కంటికి 120 శేర్లు)

నానకరాంలు	68-0-0	72-0-0
గర్కులు	59-0-0	61-8-0
పాలకుర్లు	65-0-0	67-12-0
24 నంబర్లు	74-0-0	76-0-0
బంగారుతీగెలు	73-8-0	75-0-0
గుజ్జలు	67-0-0	69-8-0
గొట్టెబియ్యం	56-0-0	58-8-0
కుసుమబియ్యం	67-0-0	68-8-0
దొడ్డు బియ్యం	62-0-0	63-12-0
సెంబర్లు కొ॥	63-0-0	66-4-0
సాంబర్లు పా॥		
కొత్తసాంబర్లు	73-0-0	79-8-0
మాకలు	41-0-0	50-0-0
వరంగల్ సాం. పా॥		
బన్సిగోధుమలు	74-0-0	78-0-0
కుస్మలు	63-8-0	67-0-0
కందులుపెద్దవి కొ॥	53-0-0	55 0-0
కందులుచిన్నవి కొ॥	47-0-0	50-0-0
మినుములు	55-0-0	57-0-0
పెసగలు	49-12-0	50-8-0
బెల్లం	59-0-0	64-8-0
పెసళ్ళు కొ॥	49-0-0	55-0-0
తెల్లజొన్నలు	48-8-0	52 0-0
పచ్చజొన్నలు	46-0-0	46-8-0
మిరపకాయలు	280-0-0	280-0-0
పసుపు	128-0-0	130-0-0
ఉల్లిగడ్డ కొ॥	12-0-0	15-8-0
చింతపండు కొ॥	80-0-0	110-0-0
నల్లవులువలు	39-8-0	40-8-0
తెల్లనువ్వులు	130-0-0	145-0-0
సర్దలు	46-0-0	47-0-0
పెద్ద కందిపప్పు	78-0-0	80-0-0
చిన్న కందిపప్పు	65-0-0	70-0-0
పెసరపప్పు	61-0-0	62-0-0
పెసరపప్పు	73-0-0	74 8-0
మినుప పప్పు	75-0-0	77-8-0
ఆముదాలు	74-0-0	76-0-0
లంకపిండి	52-0-0	52-8-0
ఇలాతికాయ చి॥	69 -0-0	74-0-0
యెర్రనువ్వులు	113-0-0	120-0-0
యెర్రబొబ్బర్లు	51-8-0	53-0-0
(12 శేర్ల మణుగు)		
అల్లం	6-8-0	8-0-0
యెల్లిగడ్డ	3-0-0	6-8-0
వల్కనూనె	22-1-0	22-4-0
ఆలుగడ్డ	4-0-0	4-6-0
(16 శేర్ల మణుగు)		
ధనియాలు	19-8-0	21-4-0

ఈప్రకారము యీరోజు అయిధరలు వ్రాయించాము. గిట్టినసరుకులు పంప వచ్చును; తెప్పించుకో వచ్చును

గుంటూరు పరిషత్ సమావేశంలో వాకౌట్

గుంటూరు, జులై 25

గుంటూరు జిల్లా పరిషత్ స్థాయీ సంఘ సమావేశం పరిషదధ్యక్షులైన శ్రీ మేడూరి నాగేశ్వరరావు (ఎం. ఎల్. ఏ) అధ్యక్షతన జరిగింది. జిల్లా అధికారులు, సభ్యులు సమావేశానికి వచ్చారు. అధ్యక్షులు ఎజండా తీసికొని ఒక్కొక్క అంశం చదివి సమాధానం చెప్ప నారంభించారు. కొంత సేపయిన తదుపరి, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (ఎం. ఎల్. ఏ) లేచి, ఎజండాలోని విషయాలను పరిశీలించటానికిగాను, సమావేశాన్ని మరుసటి దినానికి వాయిదా వేయించాలని కోరినారు, కాని అధ్యక్షుడు దానిని నిరాకరించగా, శ్రీ వావిలాల సభనుండి నిష్క్రమించారు. అధిక సంఖ్యాకులైనసభ్యులు. సభను వాయిదా వేయటానికి ఇష్టంగాలేరని చెప్పి అధ్యక్షులు సభను వాయిదా వేయ అంగీకరించలేదు. శ్రీయుతులు శివయ్య, వెంకయ్య, నాగిరెడ్డిగారలు గూడా సభనుండి నిష్క్రమించారు.

ఎసెంబ్లీ సమావేశం అయిన వారం రోజులకు పరిషత్సమావేశం ఏర్పాటు చేయటం మంచిదని శ్రీ కారుమంచి వెంకట సుబ్బయ్య అన్నారు. ఏదయినప్పటికి, సమావేశారంభానికి కొద్ది నిమిషాలు ముందుగా ఎజండా సభ్యులకు అందచేయడం అనేదాన్ని సభ్యులనేకులు తీవ్రంగా గర్హించారు.

ఎరువుల పంపిణీ

ఎరువుల పంపిణి విషయంలో శ్రీ బావయ్యకు సమాధానం చెబుతూ ఆయా పంచాయితీ సమితులతో సంప్రదించి సహకార సంఘాలద్వారా ఎరువుల పంపిణీ చేయబడుతుందని పరిషదధ్యక్షులు అన్నారు.

ఎరువులు సకాలంలో రైతులకు అందాలనీ, లేనిపక్షంలో వానిని ఇచ్చి గూడా ప్రయోజనంలేదనీ, ఈ రెండు సత్యాలను ఆధారం చేసికొని ఎరువుల పంపిణి జరగాలనీ, కాని పక్షంలో అది సరియైన విధానం కాదని పలువురు సభ్యులు తెలియజేశారు, సహకార సంఘాలు లేనిచోట్ల వానికి అనుబంధ సంఘాలను ఏర్పాటుగావించాలనీ, అంతేగాక, ఒక్కొక్క పంపిణీ కేంద్రానికి అవసరమైతే రెండు మూడు గ్రామాలను అప్పగించాలనీ కొందరు సభ్యులు అన్నారు.

కృష్ణానది కాలవలనుంచి వచ్చే నీటికి సంబంధించిన సరఫరానుగూర్చి అనేకమంది శాసన సభ్యులు, పంచాయితీ సమితుల అధ్యక్షులు తీవ్రంగా విమర్శించారు. సకాలంలో నీరు అందేటట్లు చేయాలనీ, కాని ప్రస్తుతం అలా జరుగుట లేదని అన్నారు.

పరిషత్తు భవనాలు

ప్రస్తుతంఉన్న జిల్లా పరిషత్తు కార్యాలయం, ప్రస్తుతం ఉంటున్న డిపార్టుమెంటులకే చాలక నానా ఇబ్బంది పడుతుంటే సోషల్ వెల్ఫేర్, ఇత్యాది డిపార్టుమెంట్లు గూడా ఇక్కడికి రానున్నవి. ఇక, వసతి చూపించే సమస్య చాలా తీవ్రరూపం దాల్చనున్నది. అందుకుగానుతాత్కాలికంగా షెడ్‌లను నిర్మించాలని ఆలోచనలు జరుగుచున్నవి. పశ్చాత్భవనాల నిర్మాణానికి సంబంధించినఅంచనాలు, ప్లానులు ఇంజనీరింగు డిపార్టు మెంటు వారిచే పరిశీలింపబడి ఆమోదించబడిన అనంతరం భవన నిర్మాణం జరుగుతుంది. కనీసం 3 నెలలయినా భవన నిర్మాణానికి వ్యవధి ఉంటుంది. మొత్తంఅయ్యేఖర్చు రు. 3 లక్షలపైచిల్లర.

నేరాల తగ్గుదల

పోలీసువారి ధర్మమా అని నగరంలోని రోడ్లమీదికి ఉన్నకొట్లు, దుకాణాలు అన్నీ తొలగింపబడినవి. రహదారికి ఆటంకాలు తొలగిపోయి, ప్రజలు నిర్భయంగా రోడ్లమీదనడుస్తున్నారు పోలీసుబందోబస్తు నగరంలోని అన్నిప్రధానపాఠశాలలో చేయబడిన కారణంగా నేరాలు జరగటానికి అవకాశాలు ఉండటంలేదు. త్రాగుబోతుల మీద రౌడీలమీద పోలీసులు నిఘావేసియుంచారు.

విద్యాశాఖ డైరెక్టరురాక

విద్యాశాఖ డైరెక్టరు డాక్టరు శ్రీ ఎన్. రామలాల్ గుంటూరు వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని వారి గౌరవార్థం డాక్టరు కె. వి. కృష్ణమూర్తి సంస్కృత కళాశాల అధ్యాపకబృందమూ, విద్యార్థులు, పాలకవర్గంవారు కలసి ఒక సభను ఏర్పాటు చేశారు.

పాలకవర్గం అధ్యక్షులు శ్రీ కర్నూరపు రామకృష్ణమూర్తి సభాధ్యక్షత వహించారు. (స్వ. వి)

గడ్డిఅన్నారం శివాలయం

హైదరాబాద్, జులై 25

గడ్డి అన్నారం శివాలయములో కొంత భూమి ఆక్రమించుకోబడినట్లు సి. సత్యనారాయణ అనునతడు లేఖావళిలో (19-7-60 తేదీ గోలకొండ పత్రిక) వ్రాసిన విషయం సరికాదని గడ్డిఅన్నారం బస్తీ కాంగ్రెసు సంఘాధ్యక్షుడు శ్రీ ఎల్. సత్తగౌడువ్రాస్తున్నారు.

ఒంగోలులో పన్నుల సవరణ

క్రొత్త అధికారి నియామకం

(మా విలేఖరి)

ఒంగోలు, జూలై 25

ఒంగోలు పురపాలక సంఘమునకు శ్రీ డి.పి. సుబ్రహ్మణ్యం పన్నుల సవరణ నిమిత్తము నియమించబడినట్లు అధికార వర్గముల ద్వారా తెలియుచున్నది. వారు తమ పనిని మొదలు పెట్టిరి.

గ్రామాధికారికి జరిమానా

శ్రీ వి. దశరథరామిరెడ్డి, (మునసబు మేజిస్ట్రేటు) మాచవరం గ్రామమునకుచెందిన తాత్కాలిక గ్రామాధికారి నిమ్మరాజు వెంకట్రాయ్య అను వ్యక్తికి రు. 25 లు జరిమానా విధించిరి.

ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం యీ వెంకట్రామయ్య 19-5-58 నుండి 21-8-58 వరకు తాత్కాలికమునసబుగా వ్యవహరించుచూ, వ్యవసాయ అప్పులు రు 23 4.89 న. పైసలు వసూలుచేసి, దాదాపు 10 నెలలపాటు ప్రభుత్వము వారికి చెల్లించక తనవద్ద వుంచుకొనినాడని పేర్కొనబడినది.

నాగులుప్పలపాడు పోలీసువారు యీ కేసు ఛార్జిషీటు దాఖలుచేసిరి.

దొంగతనం చేసిన వారికి కఠిన శిక్ష

శ్రీ వి. దశరథ రామిరెడ్డి, (మునసబు మేజిస్ట్రేటు) షేక్ సత్తార్‌కు 4 నెలలు, షేక్ జిలానీకి 2 నెలలు కఠినశిక్ష విధిస్తూ తీర్పుచెప్పిరి. ముద్దాయిలు యింటికి కన్నంవేసి, యింట్లోనున్న సుమారు రు. 1017 లు వస్తువులను దొంగిలించిన సందర్భములో అరెస్టు చేయబడిరి.

శ్రీ కె. సుబ్బారావు (పోలీసు ఇన్స్పెక్టర్) ముద్దాయిలను అరెస్టు చేసి, వారివద్ద పైసొమ్మును స్వాధీనపరచుకొనిరి.

నీటిసరఫరా కాఫీ హోటళ్ళకా? ప్రజలకా

నీటికొరతవలన ఒంగోలు ప్రజల ఆందోళన

(మావిలేఖరి)

ఒంగోలు, జులై 25

ఒంగోలు పట్టణమున వర్షములు లేకపోవుటవలన యేర్పడిన నీటికొరత విషయము పాఠకులకు విదితమే. నీటి కొరత తాత్కాలికముగా, (గుండ్ల కమ్మ పథకము వచ్చేలోగా) నివారించుటకు పురపాలక సంఘమువారు తాత్కాలిక నీటిసరఫరాపథక మొకటి ప్రవేశపెట్టినారు.

ఈపథకముక్రింద పట్టణ ముఖ్యప్రాంతములలో 40 నీటి పంపులను రైల్వే క్వారీ బావినుండి యేర్పాటు చేసినారు. ఇవి బహుకొద్దిమంది ప్రజలకే సరిపోవును కాన యితర పట్టణములనుండి వచ్చిన ఆరు టాంకర్ల ద్వారా నీరు సరఫరాచేస్తున్నారు.

టాంకర్ల నీటిసరఫరాలో ఒక ప్రత్యేకత వుంది, ఈటాంకర్లతో నీటి సరఫరా వందలకొలది రూపాయలు చెల్లించు ప్రజలకేగాక, ధనార్జనకొరకు యేర్పాటుచేసికొన్న స్థానిక కాఫీ హోటళ్ళకు కూడా సరఫరాచేయబడుచున్నది. హోటళ్ళకుపోయుచుండే నీరు కూడా ప్రజలకే అందజేసి మరికొంత నీటి యెద్దడిని ఎందుకు నివారించకూడదు, ప్రజలకు అర్థంకాక ఆందోళన చెందుచున్నారు.

ఒక్కొక్కహోటలుకు ఒక్కొక్క టాంకరుచొప్పున కేటాయించబడి, దానిద్వారానే నీరు సరఫరాచేయబడుచూ, యీనీటి సరఫరాకు ప్రతిఫలముగా టాంకరు సిబ్బందికి భోజనము, కాఫీ వగైరా-వగైరా-సదుపాయములు చేయబడుచున్నవి.

పురపాలక సంఘమువారు ప్రజలనుండి వసూలుచేయున్న పన్నులోనే టాంకరు సిబ్బందిని ఎందుకు పోషించకూడదు? వీళ్ళను హోటలు యజమానులే పోషించవలెనా? హోటళ్ళకు పోయబడుతున్న నీరు కూడా ప్రజలకే సరఫరాచేసి యుంటే సబబుగా యుంటుందని ఆశించవచ్చు. అంతేకాదు. యిటీవలనే జరిగిన పురపాలక సంఘ సమావేశములో నెలకు రు. 2500/లు చొప్పున టాంకరుఖర్చులకు మంజూరు చేయబడిన విషయము పాఠకులకు విదితమే.

ఈటాంకరు సరఫరా విధానము గూడా మిగుల అసంతృప్తిని కలుగజేయుచున్నది. వేళకు నిర్ణీతమయిన సమయములలో రాని యీటాంకర్లు హోటళ్ళ ముందు తెల్లవారేసరికి ప్రత్యక్షమగుచున్నవి.

దీని విషయంలో రాష్ట్రప్రభుత్వం కొంత శ్రద్ధతీసుకొని పరిస్థితిని మరికొంత మెరుగుపరచగలదని యెన్నో రోజులనుంచి నీటికొరతవలనయిబ్బంది పడుచున్న ఒంగోలు ప్రజలు ఆశిస్తున్నారు.

బీద విద్యార్థులకు ఆర్థిక సహాయం

ప్రభుత్వ నూతన పథకం

హైదరాబాద్, జులై 25

ఆర్థికంగా వెనుకబడిన అన్ని తరగతులకు చెందిన విద్యార్థులు చెల్లించిన లేదా చెల్లించవలసివున్న పరీక్ష ఫీజుల క్రింద వారికి రొక్కం గ్రాంటులు ఇవ్వడానికి తాత్కాలికచర్యగా 1959-60వ సంవత్సరంలో ప్రభుత్వం రు. 3,00,000 లను మంజూరుచేసింది. ప్రధాన పథకం రూపొందింపబడే వరకూ యీ సౌకర్యం లభింపజేయబడినది.

పాఠశాలల్లోనూ, కళాశాలల్లోనూ, పాలిటెక్నిక్కులలోనూ చివరి సంవత్సరము తరగతి పరీక్షకు హాజరవుతున్న బీదవారు, ప్రతిభావంతులు అయిన విద్యార్థులకు యీసౌకర్యాన్ని కలుగజేయడానికి ఇప్పుడు ప్రభుత్వం నిశ్చయించింది. నూతనపథకాన్ని అమలు పరచడానికి ఈ విద్యాసంవత్సరంలో రు. 5,00,000 లకు మించని వ్యయం మంజూరు చేయబడినది.

ఈపథకాన్ని అనుసరించి సాధారణ పాఠశాలలో 11 హెచ్.ఎస్.సి. లేదా ఎస్. ఎస్. ఎల్. సి. తరగతిలోనూ, హయ్యర్ సెకండరీ, బహుళార్థసాధక పాఠశాలలలో 12వ తరగతిలోనూ, ప్రి యూనివర్సిటీ తరగతిలోనూ, ఆర్ట్సు, సైన్సు, కామర్స్‌కళాశాలలో బ్యాచ్యులర్స్ లేదా ఆనర్స్ డిగ్రీ కోర్సు చివరి సంవత్సరం తరగతిలోనూ, పాలిటెక్నిక్స్‌లో వివిధ సాంకేతిక కోర్సుల ఆఖరు సంవత్సరం తరగతిలోను చదువుతున్నట్టి అన్ని మతాలకుచెందిన విద్యార్థుల (పాలురు బాలికలు)కు ట్యూషనుఫీజు, పబ్లిక్ పరీక్ష ఫీజులతోసహా వారి విద్యాఖర్చు క్రింద దిగువపేర్కొన్న షరతులకులోబడి విద్యాగ్రాంటులు ఇవ్వబడతాయి.

ఈపథకం 1960-61వ విద్యా సంవత్సరంలో అమలులోనికివచ్చి అప్పటి నుంచి అమలుపరచబడుతుంది.

గరిష్ఠపరిమితులు; గ్రాంటు మొత్తం (పూర్తిసంవత్సరానికి)

పూర్తిఫీజు మినహాయింపు వున్నవారికి 11వ తరగతి రూ. 20, 12వ తరగతి, ప్రియూనివర్సిటీతరగతి.పాలిటెక్నిక్ చివరిసంవత్సరం తరగతి రు. 30, బ్యాచులర్స్ లేదా ఆనర్స్ డిగ్రీ కోర్సుఆఖరుసంవత్సరంతరగతి రు.60.

సగంఫీజు మినహాయింపు వున్నవారికి 11వత రగతి రు. 60. 12వతరగతి రు 90, బ్యాచులర్సు రు. 150.

ఫీజు మినహాయింపులేనివారికి 11వ తరగతి రు. 100. 12వ తరగతి రు. 150, బ్యాచులర్సు రు. 240.

అర్హతలు: 1. విద్యార్థి(-ని) తండ్రి (-తండ్రి మరణించిన యెడల సంరక్షకుడు-) యొక్క వార్షిక ఆదాయం, ఈక్రింద పేర్కొన్న గరిష్ఠపరిమితులకు మించివుండకూడదు.

ఎ 11, 12 తరగతుల విద్యార్థులకు రు. 1800.

బి. పి యు.పి. విద్యార్థులు, బ్యాచులర్, హానర్స్.

పాలిటెక్నిక్ కోర్సుల తుది సంవత్సరం విద్యార్థులకు రూ. 3600

2. 1960 ఆగస్టు 15వ తేదికి విద్యార్థులు దిగువ తెలిపిన వయః పరిమితుల లోపు వుండాలి. బాలురు బాలికలకైనా సరుసగా పండ్లలో.-

11 తరగతి 18, 19, 12 తరగతి 19, 20, పి.యు సి. 19, 20. బ్యాచులర్ డిగ్రీ తుదిసంవత్సరం 22, 23 హానర్సు డిగ్రీ తుదిసంవత్సరం 23, 24 పాలిటెక్నిక్ తుదిసంవత్సరం 22, 23.

యే విద్యార్థికయినా అంతకుముందు చదివిన యేడాది పరీక్షలలో సగటున 40శాతంమార్కులకు తక్కువ వచ్చివుండరాదు. ఆయాతరగతులలో అంతకుముందు తప్పివుండక మొదటి సారి చదువుతున్న విద్యార్థులకు మాత్రమే ఈపథకంక్రింద స్కాలర్‌షిప్పుల మంజూరుకు యోగ్యత కలిగి వుంటుంది.

పైమూడు షరతులు సంతృప్తిపరచిన వారిలో ఎక్కువ మార్కులు పొందిన క్రమాన్ని బట్టి -(అంతకుముందు యేడాది పరీక్షలలో ఎక్కువ శాతం మార్కులు పొందినవారు-) గ్రాంటు అవకాశమున్నంతవరకుఇవ్వబడుతాయి.

ఈగ్రాంటులలో 40 శాతం బాలికలకు కేటాయించారు. పై షరతులు సంతృప్తిపరచిన బాలికలు తగినంత సంఖ్యలో లేకపోతే ఆరకంగా మిగిలిన వారిని యోగ్యతగల బాలురకు ఇవ్వటం జరుగుతుంది.

ఈ పథకంక్రింద గ్రాంటులు ఇంకే స్కాలర్‌షిప్‌తోపాటుగాని లేక ఇతర విద్యాసంబంధమైన రొక్కం గ్రాంటుతోగాని కలిపి ఒకేసారి పొందటానికి అవకాశం ఇవ్వబడదు.

అయితే యీపై రెండురకాల సహాయాలు ఈగ్రాంటువిలువకంటెతక్కువ అయినపుడు దీనికోసం పైసహాయాలు వదులుకోటానికి అనుమతి ఇవ్వబడుతుంది.

ఈగ్రాంటులకు దరఖాస్తులు నిర్ణీత ఫారాలలో ఆయాప్రాంతానికి చెందిన విద్యాశాఖ రీజినల్ డిప్యూటీ డైరెక్టరుకు విద్యాసంస్థల అధిపతులద్వారా పెట్టుకోవాలి.

నగరవార్తలు

హిందీ విద్యాలయము సికింద్రాబాదు

సికింద్రాబాదు హిందీ విద్యాలయ విద్యార్థి సంఘ ఎన్నికలు జరిగి దిగువ వారు ఎన్నికయినారు:

మోహనరావుఅధ్యక్షులు, లక్ష్మణరావు సెక్రటరీ (మంత్రి), ఎల్లయ్య, విజయసింగ్ ఉపమంత్రులు.

శ్రీ మున్నూరు కాపుసంఘము అల్యాబాదు

అల్యాబాదు మున్నూరు కాపు సంఘము తరపున ఆదివారము తేది 24-7-60 మధ్యాహ్నము 12 గంటలకు కీ॥ శే॥ డా॥ మల్లయ్య (R.M.O., Tever Hospital, Hyderabad) గారి సంతాప సభ శ్రీ ప్రసన్న గజానన బాలికల ఉన్నత పాఠశాలయందుజరిగినది. అఖిలభారత మున్నూరు కాపు సంఘాధ్యక్షులైన శ్రీ బొజ్జం నర్సింలుగారు అధ్యక్షత వహించినారు.

అందు డా॥ మల్లయ్యగారి అకాల మృత్యువు వలన మన సంఘమునకే కాక హైదరాబాదు మరియు సికింద్రాబాదు జంటనగరములలోనున్నసమస్త ప్రజలకు మరియు ప్రజాసంస్థలకుతీరని నష్టము కలిగినదని ఒక తీర్మానము ఆమోదింపబడినది.

ప్రణాళికా ప్రదర్శనం

కాకినాడ, తుని పట్టణాలలో

హైదరాబాద్, జులై 25

"ప్రజల ప్రణాళిక" అన్న ప్రదర్శనము కాకినాడలో అన్నదాన సమాజం మందిరంలో యీనెల 30వ తేదీ నుంచిఒకవారమురోజులుజరుగుతుంది

కేంద్ర సమాచార, రేడియో మంత్రిత్వశాఖకు చెందిన క్షేత్ర ప్రదర్శన విభాగము (హైదరాబాదు) వారు యీ ప్రదర్శనాన్ని ఏర్పాటు చేస్తున్నారు. మన పంచవర్ష ప్రణాళికల క్రింద పెట్టుకున్న లక్ష్యాలనూ, సాధించబడుతున్న అభివృద్ధినీ ఫొటోలూ, ఛార్టులూ, పటాలూ, నమూనాల రూపంలో ప్రదర్శిస్తారు.

ఇలాంటి ప్రదర్శనాన్నే తునిలో 1960 ఆగస్టు రెండవ వారములో యేర్పాటు చేస్తారు.

మార్షల్ కోనిల్‌కు ఉద్వాసన

మాస్కో, జులై 25

వార్సా ఒప్పందదేశాల కమాండర్ ఇన్ చీఫ్‌గా పనిచేసే మార్షల్ ఇవాన్ కోనిల్ తన ఉద్యోగంనుండి తొలగింపబడినట్టు సోవియట్ వార్తా సంస్థ టాస్ గత రాత్రి ప్రకటించినది.

అనారోగ్య కారణాలవల్ల తనను స్వయంగానే తనను ఉద్యోగ బాధ్యతలనుండి తప్పించవలసినదిగా కోరాడని తెలుస్తున్నది.

లైట్ హౌసులు మరియు లైట్ షిప్పుల శాఖ

ప్రకటన

విశాఖపట్టణము తొలుకు డాల్ఫిన్స్‌నోస్ లైట్ హౌస్, విశాఖపట్టణము తో కలుపుచున్న రోడ్డును అభివృద్ధి పరచుటకై నిర్మింపబడిన బిల్డింగ్ కంట్రాక్టర్ల వద్దనుండి భారతాధ్యక్షుని తరపున నిర్ణీతఫారములపై చెందర్లు కోరబడుచున్నవి. చెందరు డాక్యుమెంట్లను డైరెక్టర్ జనరల్ ఆఫ్ లైట్ హౌసెస్ మరియు లైట్ షిప్పు, రవాణా మరియు రహదార్ల మంత్రిత్వశాఖ, రహదారి విభాగము, సెంట్రల్ సెక్రటేరియట్ బిల్డింగ్, నార్త్ బ్లాక్, న్యూఢిల్లీ నుండి పొందవచ్చును. చెందరు డాక్యుమెంటుసెట్ కి రూ. 7-50 న. పైసలను గవర్నమెంటు ట్రెజరీలో గాని, లేక రిజర్వు/స్టేటు బ్యాంకు ఆఫ్ ఇండియాలలో హెడ్ ఆఫ్ ఎకౌంటు "XXV- లైట్ హౌసెస్, లైట్ షిప్స్ యూనియన్ మినిలేనియన్ రిసీట్సు"కు జమకట్టవలెను. చలానులను దరఖాస్తువెంట జతపరచి పంపవలెను, చెందర్లను స్వీకరించుటకు ఆఖరు తేది 1960 ఆగస్టు 22. అంచనా ఖరీదు మొత్తం రూ. 2,49,800/- కోరబడిన డిపాజిటు పైకము రూ. 5,000/-

DA-62 (4)/60.

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టముయొక్క సెక్షన్ (88) సబ్-సెక్షన్ (బి) ప్రకారము హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నూతనముగా యేర్పాటుచేయబడిన (హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మరియు సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌ల కౌన్సిలర్ల కలిపి) ప్రథమ సమావేశమును చార్మినార్ షహా, హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ హాలులో 3-8-1960 బుధవారం సా॥ 4-30 గం॥ జరుపబడి దిగువ వ్యవహారములు చర్చించబడును.

1. మేయర్ ఎన్నిక.
2. డిప్యూటీ మేయర్ ఎన్నిక.
3. స్టాండింగ్ కమిటీ సభ్యుల ఎన్నిక.

సెక్రెటరి,

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

హైవేస్ శాఖ

నేషనల్ హైవేస్-5 పైన సిద్ధాంతంవద్ద గోదావరి నదియొక్క వాసిష్టబ్రాంచికి అడ్డముగా ప్రతిపాదింపబడిన బ్రిడ్జికి వరద ఒడ్డులలో పుగైడ్ బండ్స్ నిర్మాణపు మరియు సమీపపు రోడ్ల వేయు పనికి 1960 ఆగస్టు 18 గురువారము సా॥ 5-00 గం॥ వరకు హైదరాబాద్ లేగంపేటలోని చీఫ్ ఇంజనీర్ (హైవేస్) ఆంధ్రప్రదేశ్ వారి కార్యాలయమునకు అందునట్లు లమ్‌సమ్ ఫారములో సీల్డు చెందర్లు కోరుచున్నారు. చెందర్లు 1960 ఆగస్టు 19 వ తేదీ శుక్రవారం ఉ॥ 11-00 గం॥ తెరువబడును. ఏ పరిస్థితిలోను చెందర్లు అంగీకరించుటకు ఆఖరి తేదీ మార్చబడదు మరియు ఆలస్యముగా వచ్చిన చెందర్లు నిరాకరించబడును.

షెడ్యూళ్ళ స్ప